నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 6-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:146 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

వివస్త్రయ్యే విమర్శల్లో విలువల నీతి రీతి పడిపోయే ప్రజల్లోనా పార్టీల పరువు ఖ్యాతి.

ప్రశ్నలు జవాబుల్లో ప్రజాస్వామ్య పరిశుద్ధత అవుతన్నది రాజకీయ ఆకాంక్షల నిబద్ధత

-వేల్పుల నారాయణ
9440433475

ప్రశ్నపత్రాలు లీక్ చేస్తే నిందితులకు పదేళ్ల జైలుశిక్ష, కోటి రూపాయల జరిమానా

న్యూ డిల్లీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పోటీ పరీక్షలు జరిగినప్పుడు ప్రశ్నపత్రాలు లీక్ చేసి డబ్బులు దండుకునే వారికి కేంద్ర ప్రభుత్వం చెక్ పెట్టనుంది. క్వశ్చన్ పేపర్ లీకేజీ లాంటి వ్యవస్థీకృత నేరాలను అడ్డుకునేందుకు ఉద్దేశించిన పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్)-2024) బిల్లును కేంద్ర సర్కారు సోమవారం లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది.కేంద్రమంత్రి జితేందర్‌సింగ్ ఈ పబ్లిక్ ఎగ్జామినేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి పాల్పడే అధికారులు, ముఠాల ఆగడాలకు ఈ బిల్లుతో కళ్లెం పడే అవకాశం ఉంది. ఈ బిల్లు చట్టంగా మారితే.. ఈ చట్టం కింద నిందితులకు గరిష్టంగా పదేళ్ల జైలుశిక్ష, నేర తీవ్రతను కోటి రూపాయల వరకు జరిమానా విధిస్తారు.రాజస్థాన్, హర్యానా, గుజరాత్, బీహార్ రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో కేంద్రం తాజా బిల్లును తీసుకువచ్చింది.

విపక్షాలు సుదీర్ఘ కాలం విపక్షంలోనే ఉండాలని భావిస్తున్నాయి

-వాటికి పోటీ చేయాలనే సంకల్పమే లోపించింది
- విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే కారణం
-త్వరలోనే కాంగ్రెస్ పార్టీ దుకాణంకు తాళాలు వేస్తాం
-బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రత్యేకంగా ప్రసంగించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సంఘటనలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. విపక్షాల చర్యలు విచిత్రంగా ఉన్నాయని, సుదీర్ఘ కాలం విపక్షంలోనే ఉండాలని ఆ పార్టీలు భావిస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యాన్ని విపక్ష సభ్యులు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. విపక్షాలు ఎన్నికల్లో పోటీకి దూరంగా జరుగుతున్నాయని, పోటీ చేయాలనే సంకల్పమే లోపించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈసారి వాళ్లు రాజ్యసభకు వచ్చే ఆలోచనలో ఉన్నారని వినర్లు వినిరారు. బీజేపీతో పోటీకి వణికిపోతున్నారని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నరేంద్ర మోదీ సోమవారం సమాధానం ఇచ్చారు. దేశంలో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ప్రధాని అన్నారు. తమ ప్రభుత్వంపై పదే పదే ఆరోపణలు చేయడమే విపక్షాలు పనిగా పెట్టుకున్నాయని. ఎన్నికల్లో ఓటమి కోసమే విపక్షాలు తీవ్రంగా కష్టపడుతున్నాయని అన్నారు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే కారణమని అన్నారు. మైనారిటీలంటూ ఎంతకాలం విభజన రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, కాంగ్రెస్ తీరు దేశానికి, ప్రజాస్వామ్యానికి నష్టమని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఇదే చివరి లోక్‌సభ సమావేశం కావడంతో.. తన స్పీచ్‌లో పొలిటికల్ స్పైనీని బాగానే దట్టించారు. మరోసారి విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తూనే.. విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. లోక్‌సభలో చివరి ప్రసంగం ఇచ్చిన ప్రధాని మోదీ.. విపక్షాలు చాలాకాలం ప్రజల మధ్యే ఉండాలని కోరుకుంటున్నాయని.. అందుకు విపక్షాలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.దేశానికి చెందిన నాలుగు స్తంభాలను తన ప్రసంగంలో ఆమె ఫోకస్ చేశారన్నారు. పిల్లర్లు ఎంత దృఢంగా ఉంటే, దేశం అంత వేగంగా వృద్ధి సాధిస్తుందని రాష్ట్రపతి భావించినట్లు ప్రధాని వెల్లడించారు. దేశంలో విపక్షం బలహీనంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ఆయన అన్నారు. గడిచిన పదేళ్లలో బలమైన ప్రతిపక్షంగా మారేందుకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం వచ్చిందని, కానీ వాళ్లు ఏమాత్రం ఎదగలేదని, అంతేకాదు ఇతర విపక్ష పార్టీలను కూడా ఎదగకుండా చేశారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ దుకాణాన్ని మూసివేస్తున్నామని, త్వరలోనే ఆ దుకాణంకు తాళాలు వేస్తామన్నారు. మరోసారి ప్రధాని మోదీ కుటుంబ పాలనపై సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబానికి మించి ఎక్కువగా ఆలోచించలేకపోయిందన్నారు. ప్రపంచంలో భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, ఇది మోదీ గ్యారెంటీ అంటూ ప్రధాని తెలిపారు. ప్రస్తుత లోక్‌సభలో ఇదే మోదీ చివరి ప్రసంగం కావడం విశేషం.

జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అసెంబ్లీలో విశ్వాస తీర్మానం

-మోదీ సర్కారుపై తీవ్ర ఆరోపణలు

జార్ఖండ్ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అసెంబ్లీలో విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా విశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని ఆరోపించారు. 2019లో జార్ఖండ్ ప్రజలు హేమంత్ సోరెన్‌ను సీఎంగా ఎన్నుకున్నారని, అలాంటి సీఎంను ఇప్పుడు బీజేపీ అరెస్ట్ చేయించిందని ఆయన విమర్శించారు.జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో గిరిజనులు ఎప్పుడు తమ బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నించినా వారి నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నం జరిగిందని చంపాయ్ సోరెన్ ఆరోపించారు. హేమంత్ సోరెన్ విషయంలో ఎంత అన్యాయం జరుగుతున్నదో ఇప్పుడు దేశమంతా చూస్తున్నదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా హేమంత్ సోరెన్ సంక్షేమ పథకాలు కనిపిస్తాయని చెప్పారు.మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేయడంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. అనంతరం జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ ఆదేశాల మేరకు ఇవాళ ఆయన అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కొంటున్నారు. రాంచి కోర్టు అనుమతితో మాజీ సీఎం హేమంత్ సోరెన్ కూడా బలపరీక్షలో ఓటు వేసేందుకు అసెంబ్లీకి వచ్చారు.కాగా, ఇవాళ ఉదయం అసెంబ్లీ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో అధికార పక్షం ఎమ్మెల్యేలు హేమంత్ సోరెన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ నుంచి బయటికి వచ్చిన తర్వాత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ అధికార పక్ష ఎమ్మెల్యేల తీరును తప్పుపట్టారు. తన ప్రసంగ ప్రతిని రూపొందించింది ప్రభుత్వమేనని, ఆ ప్రతిని చదువుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేలే నినాదాలు చేయడం సబబు కాదని ఆయన అన్నారు.కాగా, జార్ఖండ్ అసెంబ్లీలో ప్రస్తుతం మొత్తం 81 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో ఎజెఎఎం కూటమి నుంచి జేఎంఎంకు 29 మంది, కాంగ్రెస్‌కు 17 మంది, ఆర్జేడీ, సీసీఐ (ఎంఎల్) నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. మొత్తం 43 మంది ఎమ్మెల్యేల మద్దతుతో చంపాయ్ సోరెన్ బలపరీక్షలో సునాయాసంగా నెగ్గే అవకాశం ఉంది. అయితే తమకు 47 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య చెప్పారు.

ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే.

- ప్రజల ఆకాంక్ష మేరకే... 'జయ జయహే తెలంగాణ'
-ట్విట్టర్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. "ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెటాలన్న సదుద్దేశంతో ముందుకు వెళుతున్నాం. 'జయ జయహే తెలంగాణ?.' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. "జయ జయహే తెలంగాణ" గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేషన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు.

నేడు గోవాను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:గోవాను 2024 ఫిబ్రవరి 6 వ తేదీ నాడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సందర్శించనున్నారు. ఒఎన్‌జిసి సీ సర్‌వైవల్ సెంటరు ను ఉదయం పూట దాదాపు గా పది గంట ల ముప్పయ్ నిమిషాల వేళ లో ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు; ఆ తరువాత ఉదయం పూటనే సుమారు 10 గంటల 45 నిమిషాల వేళ లో ఇండియా ఎనర్జీ వీక్ 2024 ను ఆయన 'వికసిత్ భారత్, వికసిత్ గోవా 2047' కార్యక్రమం లో భాగం గా ప్రారంభిస్తారు. దీని అనంతరం, మధ్యాహ్నం పూట సుమారు 2 గంటల 45 నిమిషాల వేళ లో ఆయన వికసిత్ భారత్, వికసిత్ గోవా 2047' కార్యక్రమం లో పాలుపంచుకోనున్నారు.

శక్తి అవసరాల పరం గా స్వయం సమృద్ధి ని సాధించాలన్నది ప్రధాన మంత్రి విశేష శ్రద్ధ తీసుకొంటున్న రంగాల లో ఒక రంగం గా ఉంది. ఈ దిశ లో వేసే మరొక అడుగా అన్నట్లు గా, 'ఇండియా ఎనర్జీ వీక్ 2024' ను ఫిబ్రవరి 6 వ తేదీ మొదలుకొని 9వ తేదీ వరకు గోవా లో నిర్వహించడం జరుగుతుంది. ఇది భారతదేశం లో కెల్లా అతి పెద్దది అయినటువంటి మరియు ఎనర్జీ ఎగ్జిబిశన్ తో పాటు సమావేశం కూడా కలసి ఉండేటటువంటి ప్రత్యేక కార్యక్రమం కానుంది; ఈ సందర్భం లో ఎనర్జీ వేల్యూ చైన్ అంతటినీ ఒక చోటు కు చేర్చడం జరుగుతుంది; మరి, ఈ కార్యక్రమం భారతదేశం యొక్క శక్తి సంబంధి పరివర్తన లక్ష్యాల కు ఒక ఉత్ప్రేరకం మాదిరి గా పని చేస్తుంది. ప్రధాన మంత్రి గ్లోబల్ ఆయిల్ ఎ గ్యాస్ సిఇఒ లతోను మరియు నిపుణుల తోను ఒక సమావేశాన్ని నిర్వహించనున్నారు.

స్టార్ట్-అప్స్ ను ప్రోత్సహించడం మరియు వాటిని ఎనర్జీ వేల్యూ చైన్ తో కలపడం ఇండియా ఎనర్జీ వీక్ 2024 యొక్క ప్రధాన ధ్యేయం. ఈ కార్యక్రమాని కి వివిధ దేశాల నుండి దాదాపు గా 17 మంది శక్తి శాఖ మంత్రులు, 35,000 కు పైగా పాలుపంచుకోనున్నారు. కార్యక్రమం లో 900 కు మించిన ప్రదర్శన భాగస్వాములు కూడా పాల్గొంటారన్న అంచనా ఉంది. ఇందులో ఆరు దేశాలు కెనడా, జర్మనీ, నెదర్లాండ్స్, రశ్యా, యుకె మరియు యుఎస్ఎ మండపాల ను ఏర్పాటు చేయనున్నాయి. భారతదేశాని కి చెందిన సూక్ష్మ, లఘు మధ్యతరహా వాణిజ్య సంస్థ (ఎమ్ఎస్ఎమ్ఇ) లు శక్తి రంగం కోసం నూతనం గా ఆవిష్కరించిన పరిష్కార మార్గాల ను వివరించే ఒక విశిష్టమైన మేక్ ఇన్ ఇండియా మండపాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

గోవా లో ఒక సార్వజనిక కార్యక్రమం లో ప్రధాన మంత్రి పాల్గొని, 1310 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టుల ను ప్రారంభించడం తో పాటు శంకుస్థాపన చేయనున్నారు.

నేశనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గోవా యొక్క శాశ్వత భవన సముదాయాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు; దానిని దేశ ప్రజల కు అంకితం చేస్తారు. క్రొత్త గా నిర్మాణం పూర్తి అయిన ఈ యొక్క కేంపస్ లో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది అవసరాల ను తీర్చడం కోసం ట్యుటోరియల్ కాంప్లెక్స్, డిపార్ట్‌మెంటల్ కాంప్లెక్స్, సెమినార్ కాంప్లెక్స్, అడ్ మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్ లతో పాటు వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రం, సిబ్బంది నివాస సముదాయం, అమినిటీ సెంటర్, క్రీడా మైదానం, ఇంకా ఇతర విభిన్న సౌకర్యాల ను సిద్ధపరచడమైంది.

నేశనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాటర్ స్పోర్ట్స్ తాలూకు క్రొత్త కేంపసు ను దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అంకితం చేయనున్నారు. ఈ సంస్థ లో ప్రజల కు మరియు సాయుధ దళాల వారి కి జల ప్రధానమైన క్రీడలు మరియువ జల సంబంధి రక్షణ కార్యకలాపాల ను ప్రోత్సహించాలనే లక్ష్యం తో 28 విశిష్ట పాఠ్యక్రమాలను మొదలుపెట్టడం జరుగుతుంది. ఒక వంద టిపిడి సామర్థ్యం కలిగిన ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఫెసిలిటీ ని కూడా దక్షిణ గోవా లో ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. దీని ని 60 టిపిడి మేరకు తడి వ్యర్థాలు మరియు 40 టిపిడి మేరకు పొడి వ్యర్థాల ను శాస్త్ర విజ్ఞాన ప్రధానమైన పద్ధతిలో శుద్ధి చేయడం కోసం రూపొందించడం జరిగింది. దీనిలో 500 కెడబ్ల్యు సామర్థ్యాన్ని కలిగి ఉండేటటువంటి సౌర విద్యుత్తు ప్లాంటు కూడా ఉంటుంది. ఇది మిగులు విద్యుత్తు ను ఉత్పత్తి చేయగలదు.

ప్రధాన మంత్రి వణజి ని మరియు రీస్ మేగోస్ ను కలిపే పర్యటన కార్యకలాపాలతో పాటు గా పేసెంజర్ రోప్ వే కు ప్రధాన మంత్రి శంకుస్థాపన ను చేయనున్నారు. ఒక వంద ఎమ్ఎల్‌డి సామర్థ్యం కలిగివుండేటటువంటి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ను దక్షిణ గోవా లో నిర్మించడాని కి శంకుస్థాపన ను కూడా ఆయన చేయనున్నారు.

రోజ్ గార్ మేళా లో భాగం గా వేరు వేరు విభాగాల లో క్రొత్త గా నియామకం జరిగిన 1930 మంది అభ్యర్థుల కు నియామకపు ఉత్తర్వులను కూడా ప్రధాన మంత్రి ఇవ్వనున్నారు. వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారుల కు స్వీ కృతి లేఖల ను కూడా అందిస్తారు.

ఒఎన్‌జిసి సీ సర్‌వైవల్ సెంటరు ను దాని కోవ కు చెందిన అద్వితీయమైన ఇంటిగ్రేటెడ్ సీ సర్‌వైవల్ ట్రైనింగ్ సెంటరు వలె ప్రపంచ ప్రమాణాల కు తులతూగేటట్లు గా అభివృద్ధి పరచడమైది. దీనిలో ఒక్కో సంవత్సరం లో పదివేల మంది నుండి పదిహేను వేల మంది వరకు శ్రమికుల కు శిక్షణ ను ఇవ్వవచ్చును. దీని ద్వారా సిమ్యులేటెడ్ మరియు కంట్రోల్డ్ హార్స్ వెదర్ స్థితుల లో అభ్యాసాలు శిక్షణ లో ఉన్న అభ్యర్థుల కు సముద్ర జీవనం తాలూకు నైపుణ్యా లను వృద్ధి చెందింప చేయగలవు. అలాగే, ఒకవేళ ప్రమాదాలు తలెత్తితే వాటి బారి నుండి సురక్షితం గా ఉండే అవకాశాలు కూడా పెరగవచ్చు.

పన్నుల వాటా ఫైనాన్స్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే ఉంటాయి

-మంత్రి నిర్మలా సీతారామన్, అధీర్ రంజన్ చౌదరి మధ్య మాటల యుద్ధం
-ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపించడం సరికాదు"
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: 'పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ' అనే అంశంపై పార్లమెంటులో సోమవారంనాడు చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. బీజేపీయేతర ప్రభుత్వాల పట్ల..మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు బకాయిలు, కేటాయింపుల విషయంలో 'వివక్ష' చూపుతున్నారంటూ అధీర్ రంజన్ చౌదరి ఆరోపించారు. అధీర్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని నిర్మలా సీతారామన్ ఖండించారు. ఆయన మాటలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు."పన్నుల వాటా, రాష్ట్రాల మధ్య పంపిణీ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే ఉంటాయి. రాష్ట్రానికి ఒక రకంగా నిబంధనలు మార్చే హక్కు నాకు లేదు. కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపించడం సరికాదు" అని నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు.చర్చ సందర్భంగా అధీర్ రంజన్ జోక్యం చేసుకుంటూ, రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందడానికి కర్ణాటక తాజా ఉదాహరణ అని అన్నారు. దీనిపై కర్ణాటక మంత్రివర్గమంతా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కొద్ది నెలల క్రితం వరకూ అంతా సవ్యంగానే ఉందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమస్య మొదలైందని ఆరోపించారు. దీనిపై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, ఎస్‌జీఎస్‌టీ 100 శాతం రాష్ట్రాలకు వెళుతుందని, ఇది ఆటోమేటిక్ ప్రొవిజన్ అని చెప్పారు. ఐజీఎస్‌టీ అనేది అంతర్‌రాష్ట్ర పేమెంట్లనీ, పీరియాడికల్‌గా సమీక్ష ఉంటుందని చెప్పారు. సీజీఎస్‌టీ అనేది ఫైనాన్స్ కమిషన్ డివైడ్ చేస్తుందన్నారు. తనంతతాను ఇష్టానుసారంగా ఎలాంటి మార్పులు చేర్పులు చేయడానికి కుదరదని, ఒక రాష్ట్రాన్ని ఇష్టపడటం, మరో రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవహరించడం తమ పార్టీ రాజకీయాలకు కూడా విరుద్ధమని చెప్పారు. ఇందులో తన పాత్ర ఎంతమాత్రం లేదన్నారు. ప్రతి ఆర్థిక మంత్రి చేసినట్టుగానే 100 శాతం ఆర్థిక కమిషన్ సిఫారసులను తాను పాటిస్తానని, దీన్ని ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా తాము చేపడతామని చెప్పారు. "ఫైనాన్స్ కమిషన్ చెప్పకుండా నేను చేయడానికి ఏమీ లేదు. దయజేసి నేను ఏదో వివక్ష చూపుతున్నానని ఊహించుకోవద్దు. ఫైనాన్స్ కమిషన్‌తో మాట్లాడండి" అంటూ నిర్మలా సీతారామన్ తన చర్చను ముగించారు.

వంద రోజులలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపడతాం - ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ వైఖరి వల్లే ప్రజాస్వామ్యానికి, దేశానికి నష్టమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అంటేనే వారసత్వ రాజకీయాలని మోడీ పేర్కొన్నారు. ఎవరేమన్నా వచ్చే ఎన్నికల్లో మూడో సారి విజయం సాధిస్తామని మోడీ ధీమాను వ్యక్తం చేశారు. .

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చకు సోమవారం నాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానమిచ్చారు.అబ్ కీ బార్ మోడీకి సర్కార్ అని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. మూడో టర్మ్ లో పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకోబోతు న్నామన్నారు. వంద రోజుల్లో మరోసారి తమ ప్రభుత్వం ఏర్పడ బోతుందన్నారు.ఎన్‌డీఏకు 400కు పైగా సీట్లు వచ్చినట్టుగా మోడీ చెప్పారు. బీజేపీకి స్వంతంగా 370కి పైగా సీట్లు వస్తాయన్నారు.

భగవాన్ రాముడు తన స్వంత ఇంటికి వచ్చాడన్నారు.ఎన్‌డీఏకు 400కు పైగా సీట్లు వస్తాయని మోడీ ధీమాను వ్యక్తం చేశారు.తాము మూడో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందన్నారు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న ఇండియా ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

11వ, స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను చూసి గొప్పలు చెప్పుకున్నారని కాంగ్రెస్ పై మోడీ విమర్శలు చేశారు.కానీ తమ ప్రభుత్వం ఇండియాను ఐదో స్థానానికి తీసుకు వచ్చిందన్నారు.విపక్షాలు చాలా కాలంగా అక్కడే ఉండాలని తీర్మానించుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు.దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున దశాబ్దాల తరబడి విపక్షంలో ఉండాలని విపక్షాలు భావిస్తున్నాయని ఆయన సెటైర్లు వేశారు.విపక్షాల కోరికను భగవంతుడు నెరవేరుస్తారని భావిస్తున్నట్టుగా నరేంద్ర మోడీ చెప్పారు.

విపక్ష కూటమి అధికారంలోకి రాగానే కుల గణన : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:విపక్ష ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపడితే దేశవ్యాప్తంగా కుల గణన చేపడుతుందని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ సీఎం గిరిజనుడు అయినందునే జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

భారత్ జోడో యాత్రలో భాగంగా జార్ఖండ్ రాజధాని రాంచీలో షహీద్ మైదాన్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. కాషాయ పాలకుల హయాంలో దళితులు, గిరిజనులు, ఓబీసీలను నిర్బంధ కార్మికులుగా మార్చారని, బడా కంపెనీలు, ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు, కోర్టుల్లో వారికి ప్రాతినిధ్యం లేదని అన్నారు.

ఇది దేశం ముందున్న అతిపెద్ద ప్రశ్నని, ముందుగా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని అన్నారు. ప్రస్తుత చట్ట నిబంధనల ప్రకారం 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వలేమని, తాము అధికారంలోకి రాగానే రిజర్వేషన్‌పై పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చారు.

వనదేవతలను దర్శించుకున్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్

ములుగు , ఫిబ్రవరి 5: (నేటినిజం ప్రతినిధి): వనదేవతల అనుగ్రహంతో నాడు పరాయి పాలన నుంచి విముక్తి లభించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కఅన్నారు. సోమవారం వారు ములుగులోని గట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకొని, అక్కడ నుంచి బయలుదేరి మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకున్నారు.

అనంతరం మంత్రులు మాట్లాడుతూ.. సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుంచి గద్దెల మీదకు తీసుకొస్తున్న సమయంలోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆ తల్లుల ఆశీర్వాదంతో ఎన్నో ఏండ్ల ప్రజల కలనెరవేరిందని పేర్కొన్నారు. మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఆరు వేల బస్సులు అదుబాటులోకి ఉంచుతామన్నారు. తెలంగాణలోని మహిళలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయొచ్చన్నారు.

హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను కలిసిన రాహుల్ గాంధీ

రాంచీ, ఫిబ్రవరి 5: జార్ఖండ్ మాజీ సీఎం, జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కలిశారు. ఆ రాష్ట్రంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా ఆమెతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ ఈ విషయం తెలిపారు. రాంచీలోని హెచ్ఈసీ కాంప్లెక్స్‌లోని చారిత్రాత్మక షాహీద్ మైదాన్‌లో బహిరంగ సభకు కొన్ని నిమిషాల ముందు, జేఎంఎం-కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గిన తర్

డిజిటల్ యుగంలోనూ మూఢ విశ్వాసాల దురాచారాలు..!

(06 ఫిబ్రవరి 'అంతర్జాతీయ స్త్రీ జననేంద్రియ అవయవ వైకల్య వ్యతిరేక దినం' సందర్భంగా)

స్త్రీల జననేంద్రియ అవయవాలను, ముఖ్యంగా స్త్రీ జననేంద్రియ ప్రదేశంలోని క్లిటారిస్(స్త్రీ గుహ్యాంకురం)ను మత విశ్వాసాల మాటున బలవంతంగా తీసి వేయడమనే దురాచారం నేటి నాగరిక సమాజంలో కూడా ఆచరణలో ఉండడం అత్యంత విచారకరం. ఈ దురాచారాన్ని 'ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్,యఫ్‌జియం లేదా స్త్రీ సున్తీ' అని పిలుస్తారు. స్త్రీ జననేంద్రియ ప్రదేశంలో ఉండే చిన్న అవయవాన్ని స్త్రీ గుహ్యాంకురము (క్లిటోరిస్) ఉంటారు. ముస్లిమ్ మతంలోని బొహ్రా వర్గంలోని 6 – 7 ఏండ్ల బాలికల మర్మాంగం వద్ద ఉన్న క్లిటారిస్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం లేదా గాయపరచడం అనబడే క్రూరమైన సామాజిక ఆచారం నేటికీ పాటించుట జరుగుతున్నది. ఈ ఆచారం వెనుక స్త్రీలలో లైంగిక వాంఛలను తగ్గించడమనే ప్రధాన ఉద్దేశ్యం కూడా ఉంటుంది. ఆరు, ఏడేండ్ల బాలికల క్లిటారిస్ కట్టింగ్ చేయడమనే దురాచారానికి వ్యతిరేకంగా ప్రతియేటా 06 ఫిబ్రవరిన 'అంతర్జాతీయ స్త్రీ జననేంద్రియ అవయవ వైకల్య లేదా కట్టింగ్ వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ జీరో టాలరెన్స్ ఫర్ ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్)' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. బాలికల ఈ లింగ వివక్ష ఆచారం భారత్‌లో అధికంగా కనిపిస్తున్నది. ముస్లిమ్ మతాచారం ప్రకారం పురుషులు కూడా పురుష జననేంద్రియ అవయవ వైకల్యం లేదా పురుష సున్తీ అనబడే విధానంలో పురుషాంగం చివరన ఉన్న చర్మాన్ని బలవంతంగా తొలగిస్తారు. దీనితో కూడా వ్యక్తుల్లో కొన్ని దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

ప్రపంచవ్యాప్త మూడాచార సమస్య:

ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాల్లో 200 మిలియన్ల బాలికల క్లిటారిస్ తీసి వేయడం(యఫ్‌జియం) అనబడే దురాచారంతో బాలికలు/మహిళలు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేస్తున్నది. స్త్రీ జననాంగ కట్టింగ్ లేదా యఫ్‌యంజీ అనబడే ఆచారం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని, దీనితో బాలికల/మహిళల పట్ల వివక్షతో చిన్నచూపు చూసినట్ల అవుతుందని తెలుసుకోవాలి. ఆఫ్రికా, అరబ్, ఆసియా, పశ్చిమ యూరప్, లాటిన్ అమెరికా దేశాల్లో పాటించే యఫ్‌జియం ఆచారాన్ని 'ఖఫ్ట్ లేదా ఖఫ్జ్' అనే పేరుతో పిలుస్తారు. ఇలాంటి అనాగరిక పురాతన సాంప్రదాయంతో బాలికలు మానసిక వ్యధను, ఆనారోగ్యాన్ని అనుభవించడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. భారత్‌లోని బొహ్రా ముస్లిమ్ సమాజంలో 75 శాతం బాలికలు/మహిళలకు యఫ్‌యంజీ జరిగిందని అంచనా వేశారు. సూడాన్, ఈజిప్ట్, నైజీరియా లాంటి దేశాల్లో కూడా ఈ మూఢాచారం ఎక్కువగా కనిపిస్తోంది. సూడాన్‌లోని 15 – 49 ఏండ్ల మహిళల్లో 87 శాతం యఫ్‌జీయం దురాచారానికి లోనైనారని తెలుస్తోంది. క్లిటారిస్‌ను తొలగించడంతో పాటు యోని మార్గాన్ని ఇరుకు చేసే విధానం కూడా మతం ముసుగులో చేయడం జరుగుతోంది.

దురాచార దుష్ప్రభావాలు:

మతాచార నెపంతో అభాగ్య బాలికల్లో తీవ్ర నొప్పి, అతి రక్తస్రావం, జ్వరం, భయం, జననేంద్రియ కణజాల వాపు, టెటనస్ లాంటి అంటువ్యాధులు, పుండ్లు ఏర్పడడం, షాక్‌లు మాత్రమే కాకుండా మరణం కూడా సంభవించవచ్చు. యఫ్‌జీయంతో దీర్ఘకాలికంగా యోని సమస్యలు, రుతుస్రావ ఇబ్బందులు, లైంగిక సమస్యలు, మానసిక సమస్యలు, ప్రసవ సమయంలో అధిక శిశు మరణాలు, మూత్రపిండ సమస్యలు కూడా ఎదురవుతాయి. నేటి ఆధునిక సమాజంలో మత విశ్వాలు ముదిరి రుతుస్రావ మహిళను 'అపరిశుభ్ర' శరీరంగా కూడా భావించడం అమానవీయమే కాదు ఆక్షేపణీయం కూడా. 6 – 7 ఏండ్ల బాలికలను బాధించే యఫ్‌జియం ఆచారాన్ని నిషేధించాలనే, అది మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని, పోక్సో చట్టం పరిధిలోకి వస్తుందని ప్రజా ప్రయోజన వ్యాజ్యం కూడా సుప్రీమ్ కోర్టుకు చేరింది. ఇలాంటి అనాగరిక, మొరటు, క్రూరమైన బాలికల ఆరోగ్య సమస్యను సత్వరమే నిషేధించాలని శాస్త్రీయ దృక్పథం కలిగిన విద్యావంతులు, పౌర సమాజం కోరుకుంటున్నది. ఇలాంటి భయానక నేరపూరిత సాంప్రదాయం చిన్నారులను భయకంపితం చేయడమే కాకుండా ఎదిగిన కొద్ది అనారోగ్య కారణాలకు దారి తీస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

అవగాహనతోనే దురాచార అంతం:

సాంప్రదాయవాదులు, మూఢ విశ్వాసాలను గుడ్డిగా నమ్మే సమాజాలలో ఈ దురాచారాన్ని నిషేధించుట కొంత కష్టమే. కాని సుదీర్ఘ అవగాహనతో స్త్రీ జననేంద్రియ కట్టింగ్ బాధల నుండి బాలికలను రక్షించే ప్రయత్నాలలో భాగంగా తల్లితండ్రులును చైతన్యవంతులుగా చేయవచ్చు. యఫ్‌జియం నిషేధ చట్టం చేయడం, దానిని గట్టిగా అమలు పరచడం జరగాలి. ప్రభుత్వాల నిరంకుశ సాంప్రదాయాలు యఫ్‌జియంని అమలు చేసే ప్రయత్నాలు చేస్తాయి. ఇలాంటి ఛాందస భావాలు ఉన్న దేశాల్లో నిషేధించడం వీలు కాకపోయినా, సభ్యసమాజం పెద్ద సవాళుగానే తీసుకొని తగ్గించే కృషి నిరాటంకంగా చేయాల్సి ఉంటుంది. యఫ్‌జియం పట్ల శూన్య సహనంతో నిషేధించడానికి, ఈ దురాచారం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి 2018లో ప్రజ్ఞేష్ సింగ్ దర్శక నిర్మాతగా 40 నిమిషాల నిడివిగల లఘు చిత్రం 'షినాక్ఫ్' కూడా తీయడం జరిగింది. మహిళల ఆరోగ్యం, భద్రత, శరీరక సమగ్రత, హింస నుండి స్వేచ్ఛ, అమానవీయ పద్ధతి, స్వేచ్ఛ హక్కును హరించడం, మైనర్ బాలికలను ఇలాంటి శిక్షల నుండి రక్షించడం, లింగ సమానత్వం, మహిళా విద్య, ఆర్థిక స్వేచ్ఛ, యఫ్‌జియం దుష్పరిణామాల అనగాహన, సమ న్యాయం లాంటి చర్యలను ఐరాసలో పాటు ప్రభుత్వాలు కూడా సత్వరమే తీసుకొని యఫ్‌జియం దురాచారాన్ని నిర్మూలించే ప్రయత్నాలు గట్టిగా చేయాలి. స్త్రీ సున్తీ లేని సమాజాన్ని స్థాపించడంలో జీరో టాలరెన్స్ ప్రదర్శిద్దాం. బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం. మూఢవిశ్వాసాలకు మంగళం పాడదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మన ఆసుపత్రులు వైద్యానికి మందిరాలు, వైద్యులుగా వాటిలో సేవలందించడం మీ బాధ్యత -డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:అన్ని వ్యాధులకూ తగిన సమయంలో కీలక సంరక్షణ సేవలు అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రాణాలను రక్షించవచ్చు. బిలాస్‌పూర్, రిషీకేశ్, గోరఖ్‌పూర్, నాగ్‌పూర్, భువనేశ్వర్, దేవ్‌గఢ్ ఎయిమ్స్‌ల వ్యాప్తంగా 24 ఆరోగ్య సదుపాయాలను ప్రారంభించి, జోధ్‌పూర్ ఎయిమ్స్ కోసం 68 ఆరోగ్య సేవలకు పునాదిరాయి వేసి, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ ఎయిమ్స్ 4 స్నాతకోత్సవంలో కీలకోపన్యాసం చేస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయా పై వ్యాఖ్యలు చేశారు.

ఆయన వెంట రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ, కేంద్ర జలశక్తి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్, రాజస్థాన్ ఆరోగ్య మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ ఖిమ్సార్, రాజ్యసభ ఎంపీ శ్రీ రాజేంద్ర గెహ్లోట్ ఉన్నారు.

డాక్టర్ మనసుఖ్ మాండవీయ, శ్రీ భజన్‌లాల్ శర్మ ఉమ్మడిగా జాతీయ ఆరోగ్య మిషన్ కింద 5 ఉప – ఆరోగ్య కేంద్రాలకు శంకుస్థాపన చేసి, రెసిడెన్షియల్ హౌజింగ్ తో కూడిన 2 ఆసుపత్రులు, నూతనంగా నిర్మించిన ఎంఎన్‌సి యూనిట్లు, నూతనంగా నిర్మించిన 3 ఎంఎన్‌సి యూనిట్ల ఆసుపత్రులు, నూతనంగా ప్రసూతి గదులను నిర్మించిన 2 ఆసుపత్రులు, 4 జన ఔషధి కేంద్రాలు, నూతనంగా నిర్మించిన 3 బిపిహెచ్‌యు గదులు, 42 సబ్– హెల్త్ సెంటర్లు, 7 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 2 ఆసుపత్రులు సహా 15వ విత్త కమిషన్ కింద సివిల్ విభాగంలో 63 జాతీయ ఆరోగ్య మిషన్‌కు చెందిన 63 ప్రాజెక్టులను ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి – ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ కింద నిధులు కేటాయిస్తారు. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద కేంద్ర – రాష్ట్ర భాగస్వామ్య ప్రాతిపదికన జైపూర్‌లోని ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి దేశానికి అంకితం చేస్తారు. ఇది కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, న్యూరో సర్జరీ, మెడికల్ జెంరెంటాలజీ అనే 5 విభాగాలను నిర్వహిస్తుంది.

ప్రారంభించిన ఆరోగ్య మౌలిక సదుపాయాల కేంద్రాల వివరాలు దిగువన ఇవ్వడం జరిగింది–

భువనేశ్వర్ ఎయిమ్స్‌లో ధర్మశాల భవనం– ధర్మశాలలో 24 క్యాబిన్లు, వేర్వేరు పురుష, మహిళ బ్లాకులు, క్యాంటీన్ వార్డెన్ గది తదితరాలతో కూడిన 468 పడకలు (2 పడకలు, 4 పడకల గదులు) ఉంటాయి. ఈ భవనం పేద రోగుల సహాయకులకు ఆశ్రయాన్ని కల్పిస్తుంది. భువనేశ్వర్‌లోని నూతన ట్రామా సెంటర్‌లో కన్సల్టేషన్ గదులు, ప్రొసీజర్ గది, ఎంఒటి, ఐసియు వార్డులు, సెమినార్ హాల్, కేబిన్‌లు, ఫ్యాకల్టీ గదులు తదితరాలు ఉంటాయి.

కెన్సర్ రోగులకు చికిత్సనందించేందుకు భువనేశ్వర్‌లోని డ్యూయల్ ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్‌ను ఉపయోగిస్తారు.

ఎయిమ్స్ బిలాన్‌పూర్ లో కార్డియాక్ కాథ్ లాబ్ ప్రారంభం – ఈ ప్రయోగశాలలోని సౌకర్యాలు గుండె జబ్బులు ఉన్న రోగులకు, గుండె పోటుతో బాధపడుతున్న రోగులకు అధిక నాణ్యత గల గుండె సంరక్షణ, చికిత్సను అందించడంలో రోగులకు సహాయపడతాయి. వీరిలో చాలామందికి యాంజియోగ్రఫీ, యాంజియోప్లాస్టీ/ స్టంటింగ్ వంటి ప్రాణాలను కాపాడే అత్యవసర విధానాలను అందించడంలో తోడ్పడుతుంది.

ఎయిమ్స్ బిలాస్‌పూర్‌లో లాంఢ్రీ సేవలు.

దేవగఢ్ దేవీపూర్ ఎయిమ్స్‌లో ఎంఆర్ఐ సౌకర్యం – రోగనిర్ధారణ సేవలను మెరుగుపరిచేందుకు 3 టెస్లా మెషీన్లు ఉపయోగపడతాయి.

దేవ్‌గఢ్, దేవీపూర్ ఎయిమ్స్‌లో బాలికల హాస్టల్ – ఈ హాస్టల్‌లో ఒక్కొక్క అంతస్తులో 12 గదులతో మొత్తం 18 అంతస్థులు ఉంటాయి.

ఎయిమ్స్ గోరఖ్‌పూర్‌లో నైట్ షెల్టర్ అన్నది పేద రోగుల బంధువులు ఆసుపత్రి ఆవరణలో తమ సన్నిహితులకు దగ్గరగా ఉండేందుకు సరసమైన ధరలో సౌకర్యవంతంగా ఉండే సౌకర్యాన్ని అందిస్తుంది.

ఎయిమ్స్ గోరఖ్‌పూర్ లో షాపింగ్ కాంప్లెక్స్– మౌలిక సేవలతో పాటు నిత్యావసర, వాడుక వస్తువులు అందుబాటులో ఉండడంతో ఆవరణలో ఉండే స్థానికులు అత్యంత లాభపడతారు.

ఎయిమ్స్ గోరఖ్‌పూర్‌లోని ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి కేంద్రం నాణ్యత కలిగిన ఔషధాలు అంటే ఖరీదైన మందులే అనే భావనను ఎదుర్కొనేందుకు జెనరిక్ మందుల గురించి శిక్షణ, ప్రచారం ద్వారా అవగాహనను సృష్టిస్తుంది.

ఎయిమ్స్ జోధ్‌పూర్‌లోని ప్రధానమంత్రి భారతీయ జనౌషధి కేంద్రం నాణ్యత కలిగిన ఔషధాలు అంటే ఖరీదైన మందులే అనే భావనను ఎదుర్కొనేందుకు జెనరిక్ మందుల గురించి శిక్షణ, ప్రచారం ద్వారా అవగాహనను సృష్టిస్తుంది.

ఎయిమ్స్ జోధ్‌పూర్‌లోని మోడల్ ఎర్లీ ఇంటర్వెన్షన్ ఫర్ నియోనాటాలజీ (పుట్టిన శిశువుల విషయంలో తక్షణ జోక్యంతో చికిత్సకు కేంద్రం) అన్నది ఎయిమ్స్ జోధ్‌పూర్‌లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన అద్భుత సదుపాయం.తల్లిపాలు తాగలేని పిల్లల కోసం పౌష్టికాహారాన్ని అందించేందుకు ఎయిమ్స్ జోధ్‌పూర్‌లోని సమగ్ర చనుబాల నిర్వహణ కేంద్రం పని చేస్తుంది. ఎయిమ్స్ జోధ్‌పూర్‌లోని పిఇటి– సిటి+ ఎస్‌పిఇసిటి– సిటి మెదడులో రుగ్మతలు, గుండె సమస్యలు, ఎముకలకు సంబంధించిన సమన్వల రోగ నిర్ధారణ చేసి, పర్యవేక్షించే నడుపాయాన్ని కల్పిస్తుంది.

ఎయిమ్స్ జోధ్‌పూర్, బిఎన్ఎల్– 3 ప్రయోగశాల (విఆర్‌డిఎల్) సాధారణ వైరల్ వ్యాధులకు సెరలాజికల్, మాలిక్యులార్ రోగనిర్ధారణ × పరిశోధనను కొనసాగించేందుకు వెసులుబాటు కల్పిస్తుంది.

ఎయిమ్స్ జోధ్‌పూర్, విద్యార్థుల హాస్టల్

ఎయిమ్స్ జోధ్‌పూర్, విద్యార్థుల యాక్టివిటీ కేంద్రం

ఎయిమ్స్ జోధ్‌పూర్, టైప్ ఎ ఫ్యాకల్టీ ఆవాసాలు

ఎయిమ్స్ జోధ్‌పూర్, సెంట్రల్ యానిమల్ హౌజ్

ఎయిమ్స్ నాగపూర్ సిఎస్ఎస్‌టి సేవ శస్త్రచికిత్సలకు పరికరాలను అందిస్తుంది

ఎయిమ్స్ నాగపూర్, నైపుణ్యాల ప్రయోగశాల విద్యార్థుల అభ్యాసాలను, సులభతరం చేసేందుకు, వెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుంది.

ఎయిమ్స్ రిషీకేశ్‌లో ట్రామా ఐసియు అత్యవసర ప్రొసీజర్లకు ఉత్తమ చికిత్సను అందిస్తుంది.

ఎయిమ్స్ రిషీకేశ్, స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ భారతదేశంలోని విస్తారమైన ప్రజారోగ్య వ్యవస్థ కోసం మధ్య స్థర నిర్వహకులలో అసమతులతను తగ్గిస్తుంది.

ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, వారికి డాక్టర్ మాండవీయ స్వర్ణ పతకాలను అందించారు.

ఈ సందర్భంగా మెడికల్, నర్సింగ్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సూపర్ స్పెషాలిటీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాల పంపిణీ చేశారు.

ప్రతి పౌరునికి ఆరోగ్య సౌకర్యాలు భరించదగిన స్థాయిలో అందుబాటులో ఉండే సౌలభ్యం కలిగి, ఒకే నాణ్యతా ప్రమాణాలతో అందరికీ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందాలన్న ప్రధానమంత్రి దార్శనికత అయిన ఆయుష్మాన్ భారత్ ను పునరుద్ఘాటిస్తూ, మన ఆసుపత్రులు ఔషధాలకు ఆలయాలు, వైద్యునిగా వాటిని సేవించడం మీ బాధ్యత అని పేర్కొంటూ, వైద్య విద్యా విస్తరణను, మెరుగుదలను డాక్టర్ మాండవ్యా ప్రశంసించారు.

మరింత వివరణిస్తూ, పేదలకు ఉచిత చికిత్స అందించే 16 కొత్త ఎయిమ్స్ సంస్థలతో పాటు వ్యాధుల నివారణం కోసం ప్రివెంటివ్ స్క్రీనింగ్, జీవనశైలి విద్య, సంక్షేమ అంశాలతో కూడిన సంపూర్ణ పద్ధతిని అనుసరించే 1,60,00కు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ స్థాపన వంటి ఆరోగ్య సదుపాయాలలో గణనీయమైన వృద్ధిని డాక్టర్ మాండవీయ ఉదహరించారు. ఆరోగ్య ఛత్రాన్ని విస్తరిస్తూ, ఇసంజీవనీ, టెలిమానస్ వంటి మాధ్యమాల ద్వారా వైద్యులకు అనుసంధానత, సంప్రదింపులను అందించడం ద్వారా ఆరోగ్య సేవలు చివరి మైలుకు చేరుకునేలా భారత్ డిజిటల్ మాధ్యమాన్ని ప్రభావితం చేసి, రోగులకు అపారమైన సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది.

సికిల్‌సెల్ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, టిబి రహిత భారతదేశ ప్రచారాల వంటి చొరవలు ఆయుష్మాన్ భారత్ లక్ష్యాలను సాధించే దిశలో దేశంలోని అనేకమంది టిబి రోగులను ని–క్షయ్ మిత్రాలు దత్తత తీసుకోవడం సమలేఖనంగా ఉన్నాయని డాక్టర్ మాండవీయ నొక్కి చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనికతను ప్రశంసిస్తూ, ఆరోగ్య సేవల సౌలభ్యం, లభ్యతను పెంపొందించడం ద్వారా అందరి ప్రయోజనాల కోసం అందించిన మార్పుల పరిమాణాన్ని నొక్కి చెప్పడమే కాక, ఆరోగ్యం పట్ల సానుకూల వైఖరిని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ప్రశంసించారు.

ఆరోగ్య చొరవల ప్రభావాన్ని ప్రశంసిస్తూ, భారతదేశంలో చోటు చేసుకుంటున్న పరివర్తన మొత్తం ప్రపంచంపై అర్థవంతమైన ప్రభావాన్ని కలిగి ఉందని, మన దేశానికి, ప్రపంచానికి ఉత్తమ స్థాయిలో సేవలందించేందుకు మన వైద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ అన్నారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీమతి సుభ్రా సింగ్, ఎయిమ్స్ జోధ్‌పూర్ డైరెక్టర్ ఎస్ఎస్ అగర్వాల్, సీనియర్ ప్రభుత్వ అధికారులు, ఎయిమ్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్‌లు, డీన్, ఫ్యాకల్టీ, గ్రాడ్యుయేషన్ చేస్తున్న విద్యార్థులు హాజరయ్యారు.

ఎల్.కె. ఆడ్ వాణీని భారత్ రత్నతో సన్మానించడం జరుగుతుంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:చిరకాల అనుభవం కలిగిన నేత శ్రీ లాల్ కృష్ణ ఆడ్ వాణీ ని దేశం లో అత్యంత ఉన్నతమైంది అయినటువంటి పౌర పురస్కారం 'భారత్ రత్న' తో గౌరవించడం జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎక్స్ మాధ్యం ద్వారా పొందుపరచిన ఒక సందేశం లో ప్రకటించారు.

శ్రీ ఎల్. కె. ఆడ్ వాణీ తో శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు కూడాను. ఈ సమ్మానాన్ని శ్రీ ఆడ్ వాణీ అందుకోనుండడం పట్ల ఆయన కు అభినందనల ను శ్రీ నరేంద్ర మోదీ "శ్రీ ఎల్.కె. ఆడ్ వాణీ గారి కి భారత్ రత్న ను కట్టబెట్టడం జరుగుతుంది అని తెలియజేస్తున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆయన తో నేను మాట్లాడాను కూడా. ఈ సత్కారం తో ఆయన కు సమ్మానం లభించనుండడం పట్ల ఆయన కు అభినందనల ను తెలియజేశాను. మన కాలం లో అమిత మాన్యుడు అయినటువంటి రాజనీతిజ్ఞ?ల లో ఒకరైన ఆయన భారతదేశం యొక్క అభి వృద్ధి కి అందించిన తోడ్పాటు మహత్తరమైంది. అట్టడుగు స్థాయి లో పనిచేయడం నుండి మొదలైన మన దేశానికి ఉప ప్రధాని గా సేవల ను అందించడం వరకు ఆయన యొక్క జీవనం ఎదుగుతూ వచ్చింది. ఆయన మన దేశానికి హోం శాఖ మంత్రి గాను మరియు సమాచార, ప్రసార శాఖ మంత్రి గా కూడా పేరు తెచ్చుకొన్నారు. ఆయన ఏర్పరచినటువంటి పార్లమెంటరీ సంప్రదాయాలు ఎల్లప్పటికీ మార్గదర్శకప్రాయం అయినటువంటివీ, చాలా లోతైన అవగాహన తో కూడుకొన్నటువంటివీనూ."

"సార్వజనిక జీవనం లో ఆడ్ వాణీ గారు దశాబ్దాలు పాటు చేసిన సేవ లలో పారదర్శకత్వానికి మరియు అఖండత కు తిరుగులేనటువంటి నిబద్ధత ను చాటిచెప్పి రాజకీయ నైతిక పంథా లో ఒక మార్గసూచకమైన ప్రమాణాన్ని నెలకొల్పాయి.

జాతీయ ఏకత్వాన్ని మరియు సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందింప చేసే దిశ లో ఆయన సాటి లేనటువంటి ప్రయాసల కు నడుం కట్టారు. ఆయన కు భారత్ రత్న తో సమ్మానించనుండడం అనేది ఒక చాలా ఉద్వేగభరితమైనటువంటి క్షణం గా నాకు అనిపిస్తోంది అంటాను.

ప్రజావాణికి 75 ఫిర్యాదులు

సంగారెడ్డి,ఫిబ్రవరి 5 (నేటి నిజం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

వచ్చిన 75 ఫిర్యాదులలో 25 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 50 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. జాప్యం చేయరాదని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏపీలో పిచ్చోడి చేతికి అధికారం ఇచ్చారు..

–అన్నీ వ్యవస్థలను భ్రష్టుపట్టించారు – నిప్పులు చెరిగిన చంద్ర బాబు

విశాఖపట్నం ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో పిచ్చోడి చేతికి అధికారం ఇచ్చారని.. ఏపీ సీఎం జగన్‌ను ఉద్దేశించి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. సోమవారం నాడు ఏలూరులోని చింతలపూడి సభలో "రా.. కదలిరా" కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సభకు కార్యకర్తలు, నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... జగన్‌ను భరించే స్థితిలో ప్రజలు లేరన్నారు. మళ్లీ ఇటుక.. ఇటుక పేర్చుకుని రాష్ట్రాన్ని నిర్మించుకుందామని తెలిపారు. మందుబాబుల దగ్గర జలగలాగా జగన్ పైసలను దోచేస్తున్నారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లక్షల కోట్లు దోచేశారు

వైసీపీ నేతలు రూ.లక్షల కోట్లు దోచేశారని మండిపడ్డారు. జగన్ అర్జునుడు కాదు.. అక్రమార్జునుడని ఆరోపించారు. దేశ రాజకీయాల్లో ఇంత అక్రమార్జునుడిని చూడలేదని చెప్పారు. కలియుగంలో జగన్ బకాసురుడని మొత్తం మింగేస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచారని ధ్వజమెత్తారు. రూ.64 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచారని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి ఇక 64 రోజులే గడువుందని.. ఆ పార్టీ ఇంటికి వెళ్లడం ఖాయమని.. టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. యువత ఎటువైపు ఉంటే.. అటువైపే గెలుపు ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికలు టీడీపీ – జనసేన కూటమికి కాదని.. రాష్ట్ర భవిష్యత్ కోసం జరిగే ఎన్నికలని చెప్పారు. ఈ ఎన్నికలు రాష్ట్రాభివృద్ధికి అవసరమని తెలిపారు.

జగన్ అన్నీ వ్యవస్థలను భ్రష్టుపట్టించారు

జగన్ ధనదాహంతో ఉన్నారని మండిపడ్డారు. జగన్‌కు ఉత్తరాంధ్ర మీద ప్రేమ లేదని.. కేవలం భూముల మీద మాత్రమే ప్రేమ ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్‌ను అమలు చేస్తామన్నారు. వైసీపీ సిద్ధమంటూనే సందిగ్ధంలో పడిపోయిందన్నారు. "సిద్ధం" లేదు, బూడిద లేదన్నారు. జగన్ పాలన వల్ల నిలిచి పోయిన ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఏపీ భవిష్యత్తు కోసం తెలుగుదేశాన్ని గెలిపించాలని... సీఎం జగన్ అన్నీ వ్యవస్థలను భ్రష్టుపట్టించారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఖాతాలో ఖానాపూర్.. బిఆర్ఎస్ చేజారిన మునిసిపాలిటీ..

ఆదిలాబాద్, ఫిబ్రవరి 5:బీఆర్ ఎస్ పార్టీకి చెందిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ ల పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం 9 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలిపినట్లు నిర్మల్ ఆర్డీవో మున్సిపల్ ప్రత్యేక అధికారి రత్న కళ్యాణి తెలిపారు. గత మూడు నెలలుగా క్యాంపు రాజకీయాల అనంతరం సోమవారం అవిశ్వాస సమావేశం నిర్వహించారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసానికి మద్దతుగా గత నెల 5న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర పార్టీలకు చెందిన 9మంది కౌన్సిలర్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ కు నోటీసులు ఇచ్చారు.వీరి నోటీసుల అనంతరం కలెక్టర్ జనవరి 12న, ఫిబ్రవరి 5న అవిశ్వాస నోటీసుపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటీసులు జారీచేశారు. ఈ మేరకు ప్రత్యేక సమావేశ నిర్వహణ బాధ్యతలు నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణికి అప్పగించడంతో ఆమె సోమవారం సమావేశం నిర్వహించారు. చైర్మన్ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు, బీజేపీకి చెందిన ఒక్కరు, స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాస ప్రక్రియ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో తెలిపారు. కాగా కొత్త మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎవరిని ఎన్నుకుంటారన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్పై లింబాద్రి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ మంజుల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వాట్సాప్ ఖాతాదారులకు షాక్.. 69 లక్షల ఖాతాలను న

ఒడిషాలోని సంబల్‌పూర్‌లో రూ.68,000 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టుల ప్రారంభం.. జాతికి అంకితం.. శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఒడిషాలోని సంబల్‌పూర్‌లో రూ.68,000 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, జాతికి అంకితం, శంకుస్థాపన చేశారు. వీటిలో ఇంధన రంగానికి ఊపునిచ్చే సహజ వాయువు, బొగ్గు, విద్యుదుత్పాదన వంటివి సహా జాతీయ రహదారులు, రైల్వేలు, ఉన్నత విద్యా రంగం సంబంధిత కీలక ప్రాజెక్టులున్నారు. ఈ సందర్భంగా ఐఐఎం-సంబల్‌పూర్ నమూనాతోపాటు అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కూడా శ్రీ మోదీ తిలకించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తూ- విద్య, రైల్వే, రోడ్లు, విద్యుత్, పెట్రోలియం రంగాల్లో దాదాపు రూ.70,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు నేడు ప్రారంభించబడటాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఒడిషా ప్రగతి ప్రయాణంలో ఇదొక కీలక ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఒడిషాలోని పేదలు, కార్మికులు, రోజుకూలీలు, వ్యాపారులు, రైతులు తదితర అన్నివర్గాల వారికి ఈ అభివృద్ధి ప్రాజెక్టుల ఫలితాలు అందుతాయని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఒడిషా యువతకు వేలాది కొత్త ఉపాధి అవకాశాలు కూడా అందివస్తాయని చెప్పారు.

భారత మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ లాల్ కృష్ణ అద్వానీకి 'భారతరత్న' ప్రదానం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఉప ప్రధానిగానే కాకుండా హోం మంత్రిగా, సమాచార-ప్రసార శాఖ మంత్రిగానూ శ్రీ అద్వానీ అనువమాన సేవలందించారని కొనియాడారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యం పట్ల అత్యంత విధేయతగల పార్లమెంటు సభ్యునిగా దశాబ్దాల అనుభవం ఆయన సొంతమని అభివర్ణించారు. "అద్వానీ జీని 'భారతరత్న'తో సత్కరించడం ద్వారా తన సేవకు జీవితాన్ని అంకితం చేసినవారిని దేశం ఎన్నటికీ విస్మరించబోనని చాటింది'' అని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. శ్రీ ఎల్. కె.అద్వానీ తనపై ప్రేమాభిమానాలు చూపడమేగాక ఆశీర్వదించి, మార్గనిరేశం చేయడం తన అదృష్టమని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అలాగే పౌరులందరి తరఫున ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, అద్వానీ జీకి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

ఒడిషాను విద్య, నైపుణ్యాభివృద్ధి కూడలిగా మార్చేందుకు ప్రభుత్వం నిరంతర కృషి చేసిందని ప్రధానమంత్రి అన్నారు. ఈ మేరకు గత దశాబ్ద కాలంలో 'ఐఐఎస్ఇఆర్'-బెర్హంపూర్ సహా భువనేశ్వర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వంటి ఆధునిక విద్యా సంస్థల ఏర్పాటుతో ఒడిషా యువత భవితవ్యం ఎంతో మారందన్నారు. ఈ నేపథ్యంలో ఆధునిక మేనేజ్‌మెంట్ సంస్థగా ఇవాళ 'ఐఐఎం-సంబల్‌పూర్' శాశ్వత ప్రాంగణం ప్రారంభంతో దేశ ప్రగతిలో రాష్ట్రం పాత్ర మరింత బలోపేతం చేయబడిందన్నారు. కాగా, మహమ్మారి సమయంలో ఈ సంస్థకు (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) శంకుస్థాపన చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కరోనా విజృంభణ ఫలితంగా ఎదురైన అన్ని అడ్డంకులను అధిగమించి దీన్ని పూర్తి చేయడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరినీ ప్రధానమంత్రి ప్రశంసించారు. "దేశంలోని అన్ని రాష్ట్రాలూ అభివృద్ధి చెందితేనే వికసిత భారత్ లక్ష్యం నెరవేరుతుంది" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. తదనుగుణంగా ప్రతి రంగంలో ఒడిషాకు సంపూర్ణ మద్దతునిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఈ మేరకు గత 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వ కృషిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- ఒడిషాలో పెట్రోలియం, పెట్రోరసాయనాల రంగంలో దాదాపు రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల కోసం బడ్జెట్ కేటాయింపులు 12 రెట్లు పెరిగాయని, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో 50,000 కిలోమీటర్ల, రాష్ట్ర పరిధిలో 4,000 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించినట్లు వివరించారు.

రాష్ట్రంలో ఇవాళ మూడు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాన్ని ప్రస్తావిస్తూ- ఒడిషా, జార్ఖండ్ మధ్య అంతర్రాష్ట్ర అనుసంధానం సహా ప్రయాణ దూరం కూడా తగ్గుతుందని ప్రధాని తెలిపారు. గనుల తవ్వకం, విద్యుత్తు, ఉక్కు పరిశ్రమలకు సంబంధించి ఈ ప్రాంతం తన సామర్థ్యాన్ని రుజువు చేసుకున్నదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కొత్త అనుసంధాన ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతం మొత్తంలో కొత్త పరిశ్రమల స్థాపన అవకాశాలు కలుగుతతాయని, తద్వారా వేలాది కొత్త ఉపాధి అవకాశాలు కూడా అందివస్తాయని పేర్కొన్నారు. సంబల్‌పూర్-తాల్చేర్ విభాగంలో రైలు మార్గం డబ్లింగ్, జార్-తర్భా నుంచి సోన్‌పూర్ సెక్షన్ వరకూ కొత్త రైలు మార్గం ప్రారంభం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. "పూరీ-సోన్‌పూర్ ఎక్స్ ప్రెస్ ద్వారా సుబర్ణపూర్ జిల్లా కూడా అనుసంధానితమై భక్తులకు జగన్నాథుని దర్శన సౌలభ్యం ఇనుమడిస్తుంది" అని ఆయన చెప్పారు. అలాటే ఇవాళ ప్రారంభించిన సూపర్ క్రిటికల్, అల్ట్రా-సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఒడిషాలోని ప్రతి కుటుంబానికి సరిపడా విద్యుత్తును అందుబాటు ధరతో అందించగలవని శ్రీ మోదీ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "గత 10 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వ అనుసరించిన విధానాల ద్వారా ఒడిషా ఎంతో ప్రయోజనం పొందింది'' అని పేర్కొన్నారు. ముఖ్యంగా గనుల తవ్వకం రంగంలో విధాన మార్పుల ద్వారా ఒడిషా ఆదాయం 10 రెట్లు పెరిగిందని ఆయన వెల్లడించారు. మునుపటి విధానాల వల్ల గనుల తవ్వకం జరిగే ప్రాంతాలు, రాష్ట్రాలకు ఖనిజోత్పత్తి ప్రయోజనాలు దక్కేవి కావని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అయితే, తాము జిల్లా మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడంతో ఈ సమస్యకు పరిష్కార కావడం ఆ రంగం అభివృద్ధిలో పెట్టుబడులకు భరోసా లభించిందని నొక్కివెప్పారు. అలాగే ఏ ప్రాంతంలో మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయం వస్తున్నదో అక్కడి అభివృద్ధికి ఊతం లభించిందన్నారు. ఇందులో భాగంగా "ఒడిషాకు ఇప్పటిదాకా రూ.25,000 కోట్లకుపైగా నిధులు దక్కగా, ఆ సొమ్మును మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమానికి వినియోగిస్తున్నారు" అని ప్రధాని తెలిపారు. చివరగా, ఒడిషా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇదే అంకిత భావంతో ఈ కృషిని నిరంతరం కొనసాగిస్తుందని హామీ ఇస్తూ ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు.

దేశ ఇంధన భద్రత బలోపేతం దిశగా ప్రధాని దార్శనికతకు అనుగుణంగా ఒడిషాలోని సంబల్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ కార్యక్రమంలో ఇంధన రంగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన సహా మరికొన్ని జాతికి అంకితం చేయబడ్డాయి:-

ప్రధానమంత్రి 'జగదీష్‌పూర్-హల్దియా అండ్ బొకారో-ధమ్రా పైప్‌లైన్ ప్రాజెక్ట్ (జెహెచ్‌బిడిపిఎల్)' కింద 'ధమ్రా-అంగుళ్ పైప్‌లైన్ సెక్షన్' (412 కి.మీ)ను ప్రారంభించారు. 'ప్రధానమంత్రి ఊర్జా గంగా'లో భాగంగా రూ.2450 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఒడిషాను జాతీయ గ్యాస్ గ్రిడ్‌తో అనుసంధానిస్తుంది. అలాగే ముంబై-నాగ్‌పూర్-ఝార్సుగూడ పైప్‌లైన్‌లోని 'నాగ్‌పూర్-ఝార్సుగూడ సహజ వాయువు పైప్‌లైన్ విభాగం' (692 కి.మీ)' పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇది రూ.2660 కోట్లకుపైగా వ్యయంతో రూపొందుతుండగా- దీనివల్ల ఒడిషా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలకు సహజవాయువు సౌలభ్యం మెరుగుపడతుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి దాదాపు రూ.28,980 కోట్ల విలువైన పలు విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతోపాటు మరికొన్నిటిని జాతికి అంకితం చేశారు. ఈ మేరకు ఒడిషాలోని సుందర్‌గఢ్ జిల్లాలో ఎన్టీపీసీ దార్లిపాలి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ (2ఙ800 మె.వా), ఎన్ఎస్‌పిసిఎల్-రూర్కెలా పవర్ ప్రాజెక్ట్-ఎఎ విస్తరణ ప్రాజెక్ట్ (1ఙ250 మె.వా)లను ఆయన జాతికి అంకితం చేశారు. ఒడిషాలోని అంగుళ్ జిల్లాలో ఎన్టీపీసీ-తాల్చేర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, స్టేజ్-ఎఎఎ (2ఙ660 మె.వా) ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ విద్యుత్ ప్రాజెక్టులు ఒడిషాతోపాటు పలు ఇతర రాష్ట్రాలకు తక్కువ ధరకే విద్యుత్తును సరఫరా చేస్తాయి.

ఇవే కాకుండా రూ.27000 కోట్లకుపైగా విలువైన నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సి) తాలాబిరా థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. స్వయం సమృద్ధ భారతంపై ప్రధాని దార్శనికతకు అనుగుణంగా ఈ అత్యాధునిక ప్రాజెక్ట్ ద్వారా 24 గంటలూ విశ్వసనీయ రీతిలో అందుబాటు ధరకు విద్యుత్తు అందుతుంది. తద్వారా దేశ ఇంధన భద్రతకు గణనీయంగా దోహదం చేయడమేగాక ఆర్థిక వృద్ధి, శ్రేయస్సులోనూ కీలక పాత్ర పోషిస్తుంది.

'ఫస్ట్ మైల్ కనెక్టివిటీ' (ఎఫ్ఎంసి) ప్రాజెక్టులుసహా మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ బొగ్గు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు- వీటిలో రూ.2,145 కోట్లతో నిర్మించిన అంగుళ్ జిల్లాలోని తాల్చెర్ బొగ్గు క్షేత్రంల భువనేశ్వరి ఫేజ్-1, లజ్‌కురా రాపిడ్ లోడింగ్ సిస్టమ్ (ఆర్ఎల్ఎస్) ఉన్నాయి. ఇవి ఒడిషా నుంచి పొడి ఇంధన నాణ్యతతోపాటు సరఫరా వేగాన్ని కూడా పెంచుతాయి. రాష్ట్రంలోని జార్సుగూడ జిల్లాలో రూ.550 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించిన 'ఐబి వ్యాలీ వాషరీ'ని కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది నాణ్యత మెరుగుదిశగా బొగ్గు ప్రాసెసింగ్‌లో ఆవిష్కరణాత్మకత, సుస్థిర సూచించే వినూత్న మార్పు నమూనాకు ఇది ఉదాహరణగా నిలుస్తుంది. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ రూ.878 కోట్ల పెట్టుబడితో నిర్మించిన 50 కిలోమీటర్ల పొడవైన జార్సుగూడ-బర్పాలి-సర్దేగా రైలు మార్గం ఫేజ్-1 రెండో మార్గాన్ని ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు.

రాష్ట్రంలో దాదాపు రూ.2110 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన మూడు జాతీయ రహదారుల ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. వీటిలో ఎన్‌హెచ్-215 (కొత్త నంబర్ 520) పరిధిలోని రిములి-కొయిడా విభాగం నాలుగు వరుసలుగా విస్తరణ; ఎన్‌హెచ్-23 (కొత్త నం.143) పరిధిలోని బిరామిత్రపూర్-బ్రహ్మణి బైపాస్ ఎండ్ విభాగం; బ్రాహ్మణి బైపాస్ ఎండ్-రాజముండా విభాగం నాలుగు వరుసలుగా విస్తరణ పనులున్నాయి. ఈ ప్రాజెక్టులవల్ల అనుసంధానం మెరుగు కావడమే కాకుండా ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి.

ప్రధానమంత్రి దాదాపు రూ.2146 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులలో కొన్నిటికి శంకుస్థాపన చేయడంతోపాటు మరికొన్నిటిని జాతికి అంకితం చేశారు. ఇందులో భాగంగా సంబల్‌పూర్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి ఆయన శంకుస్థాపన చేశారు. దీన్ని శైలశ్రీ రాజభవనం నిర్మాణశైలి స్ఫూర్తితో అభివృద్ధి చేస్తారు. ఇక సంబల్పూర్-తాల్చేర్ రైలు మార్గం డబ్లింగ్ (168 కి.మీ), జార్తర్భా-సోనేపూర్ కొత్త రైలు మార్గం (21.7 కి.మీ) ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. వీటివల్ల ఈ ప్రాంతంలో రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం ఇనుమడిస్తుంది. మరోవైపు ఈ ప్రాంతంలోని రైలు ప్రయాణికులకు అనుసంధాన మెరుగు దిశగా పూరీ-సోనేపూర్-పూరీ వీక్లీ ఎక్స్ ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి సాగనంపారు.

కాగా, ఐఐఎం-సంబల్‌పూర్ శాశ్వత ప్రాంగణానికి ప్రారంభోత్సవం చేయడంతోపాటు జార్సుగూడ ప్రధాన తపాలా కార్యాలయం వారసత్వ భవనాన్ని ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా "జయ జయహే తెలంగాణ"

-ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నగర శాఖ

హైదరాబాద్ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా "జయ జయహే తెలంగాణ" పాటకు క్యాబినెట్ ఆమోదం పొందినందుకు తెలంగాణ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి క్యాబినెట్ కి తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నగర శాఖ అధ్యక్షులు అర్. నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. అన్న ఈ మన పాటకు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆశాజ్యోతి గా నిలిచినదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన ఈ పాట కనుమరుగై పోతుందో అన్న భయం అయింది తెలంగాణ రాక్షస పాలనలో తెలంగాణ ద్రోహుల పానాలలో పది సంవత్సరాలు దీనస్థితిలో ఉండిపోయిన ఈ పాట ఇప్పుడు తెలంగాణ ఇచ్చిన తెలంగాణ ఏర్పడిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో రేవంత్ రెడ్డి అన్న పరిపాలనలు లో ఊపిరి పోసుకు ందన్నారు. నా పాట జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నగారికి ఉద్యమ అభినందనలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అధికార క్యాబినెట్ మీటింగ్లో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగస్తులకు డిఏ ప్రకటి స్తారని ఆశాభావం లో ఉద్యోగస్తులు ఉండే దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి క్యాబినెట్ తెలంగాణ ఉద్యోగుల పట్ల మూడు పెండింగ్లో హన్న 3.డీ ఏ లను వెంటనే ప్రకటిస్తారని కోరుకుంటున్నామన్నారు.

టెలికాం రంగంలోని స్టార్టప్ లు/ కంపెనీలకు బెంగళూరులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన డాట్ సాంకేతిక విభాగం "టిఇసి"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:టెలికమ్యూనికేషన్ రంగంలోని స్టార్టప్ లు/ కంపెనీలకు టెలికం పరికరాల తప్పనిసరి టెస్టింగ్, ధృవీకరణ (ఎంటిసిటిఇ), టైప్ అప్రూవల్స్, ఇంటర్ ఫేస్ అప్రూవల్, సర్టిఫికేట్ ఆఫ్ అప్రూవల్, టెక్నాలజీ అప్రూవల్, టెక్నాలజీ అప్రూవల్, ల్యాబ్ హోదా వంటి స్వచ్ఛంద టెస్టింగ్, సర్టిఫికేషన్ ల పై టెలికమ్యూనికేషన్స్ శాఖ (డాట్) సాంకేతిక విభాగం టిఇసి 2024 ఫిబ్రవరి 02 న బెంగళూరు ఐటిఐ కాంప్లెక్స్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో డాట్ ఎల్ ఎస్ ఏ అధికారులు/ ఐ టి ఐ, సి డి ఒ టి లతో పాటు స్టార్టప్ లు/ఎం ఎస్ ఎం ఇ లకు చెందిన సుమారు 70 మంది పాల్గొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ కింద ప్రధాన మంత్రి దార్శనికతను సాకారం చేయడానికి ఎంతో సహాయపడే వివిధ టిఇసి పథకాల గురించి స్టార్టప్ లు ఎంఎస్ఎమ్ఇ లలో అవగాహన కల్పించడానికి ఇది ఒక చొరవ. ఈ టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియలు, ఇంకా స్టార్టప్ లు, ఎంఎస్ ఎం ఇ ల కోసం చేపట్టిన కాన్స్ సర్టిఫికేషన్, ఎస్ సి ఎస్ సర్టిఫికేషన్ వంటి ఇతర కొత్త కార్యక్రమాలను గురించి సదస్సులో పాల్గొన్న వారికి వివరించారు.

ఎన్ మురళీ కృష్ణ డి డి జి, ఆర్ టి ఇ సి, బెంగళూరు అధ్యక్షతన ఐటిఐ సహకారంతో టి ఇ సి/డాట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పి కె పాండా, డైరెక్టర్ టి ఇ సి; సునీల్ కుమార్, డైరెక్టర్ టెక్నాలజీ, డాట్; ఎల్ ఎస్ ఎ అధికారులు, శ్రీమతి లత, ఎ జి ఎం, శ్రీమతి అల్లీరాణి, ఐటీఐ డి జి ఎం తదితరులు కూడా హాజరై స్టార్టప్ లు, ఎంఎస్ఎంఇ లకు ఐ టి ఐ లో ఉన్న వివిధ సౌకర్యాల సమాచారాన్ని అందించారు. డాక్టర్ ప్రశాంత్ డిడిజి సిఎ మాట్లాడుతూ, సర్వీస్ ప్లాట్ ఫామ్ గా టెస్టు పై టిఇసి చొరవలు , రిమోట్ భాగస్వామ్యం ద్వారా ఐపిఆర్, ఎస్ఇపి ఇ ఎస్ జి ప్రాముఖ్యత ను వివరించారు.

డిజిటల్ కమ్యూనికేషన్ కమిషన్ (డిసిసి) గత ఏడాది డిసెంబర్ 29 న టిఇసి స్వచ్ఛంద ధృవీకరణ పథకం కింద సర్టిఫికేట్ ఆఫ్ అప్రూవల్ (సిఒఎ) , టెక్నాలజీ అప్రూవల్ ఆన్ లైన్ మాడ్యూల్స్ ను ప్రారంభించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంచడం, ఆత్మనిర్భర్ భారత్ ను ప్రోత్సహించడం లక్ష్యంగా సి డి ఒ టి ఈ మాడ్యూల్స్ ను రూపొందించింది. టైప్/ ఇంటర్ఫేస్ అప్రూవల్ కోసం ఆన్-లైన్ మాడ్యూల్స్ గతంలో 07.07.2023 నుండి అమలులోకి వచ్చాయి. టెలికాం, సంబంధిత ఐసిటి రంగంలో స్టార్టప్ లు, ఎంఎస్ఎమ్ఇ లకు ప్రోత్సాహకరమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందించే టెస్టింగ్ , సర్టిఫికేషన్ ప్రక్రియను క్రమబద్ధీకరించే దిశగా దీనిని ఒక ముఖ్యమైన అడుగుగా గుర్తించారు. స్టార్టప్ లు, ఎంఎస్ఎంఇ లు తమ ఉత్పత్తుల విశ్వసనీయత కోసం టెలికాం రంగానికి సంబంధించిన తమ ఉత్పత్తులకు ఈ సర్టిఫికెట్లను తీసుకోవడం ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

ఫలితంగా ఇప్పుడు టైప్ అప్రూవల్ సర్టిఫికేట్, ఇంటర్ ఫేస్ అప్రూవల్ సర్టిఫికేట్, సర్టిఫికేట్ ఆఫ్ అప్రూవల్ (సీఓఏ), టెక్నాలజీ అప్రూవల్ సర్టిఫికేట్ సహా వాలంటరీ టెస్టింగ్ అండ్ సర్టిఫికేషన్ కింద అన్ని రకాల సర్టిఫికెట్ల కోసం ఆన్లైన్ మాడ్యూల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

జనవరి 02, 2024 న, టిఇసి మరో 37 ఉత్పత్తులను సరళీకృత సర్టిఫికేషన్ పథకం కిందకు తీసుకువచ్చింది, తద్వారా సర్టిఫికేషన్ కోసం తీసుకునే సమయాన్ని ఎనిమిది వారాల నుండి రెండు వారాలకు తగ్గించింది. మీడియా గేట్ వే, ఐపీ సెక్యూరిటీ ఎక్విప్ మెంట్, ఐపీ టెర్మినల్స్, ఆప్టికల్ ఫైబర్ లేదా కేబుల్, ట్రాన్స్ మిషన్ టెర్మినల్ ఎక్విప్ మెంట్ మొదలైనవి ఈ ఉత్పత్తుల్లో ఉన్నాయి. జి సి ఎస్ , ఎస్ సి ఎస్ కేటగిరీతో సంబంధం లేకుండా ఎం టి సి టి ఇ కింద సమర్పించే తక్షణ అవసరాల (ఇ ఆర్) ఆధారిత దరఖాస్తులకు కేవలం అడ్మిన్‌స్ట్రేటివ్ ఫీజును మాత్రమే టి ఇ వసూలు చేస్తుంది. మూల్యాంకన రుసుమును పూర్తిగా మాఫీ చేశారు. ఇది ఒరిజినల్ ఎక్విప్ మెంట్ తయారీదారు (ఒఇఎం) కట్టేదా దరఖాస్తుదారులకు భారీ ఉపశమనం, ఎందుకంటే ఇది దరఖాస్తు రుసుమును 80 శాతానికి పైగా తగ్గిస్తుంది, తద్వారా కట్టుబాటు భారాన్ని మరింత తగ్గిస్తుంది.

మా ధ్యేయం సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యం- గవర్నర్ అబ్దుల్ నజీర్

అమరావతి, ఫిబ్రవరి 5: సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారిత అంశాలతో సమాజంలో ప్రతి వర్గం అవసరాలను తీర్చేరీతిలో ..చిన్నారులు, మహిళలు, వృద్ధులు, రైతులు, చేనేత కార్మికులు, ఇలా అన్ని వర్గాలను ఆదుకునే రీతిలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అనేక మార్పులు తీసుకువచ్చామని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగబోతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సాగిందిలా?విజయవాడలో ప్రపంచంలో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని, 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ విగ్రహం ఏర్పాటు పట్ల సీఎం జగన్, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

పేదలకు లబ్ధిచేకూరేలా పథకాలు..

అల్పాదాయ వర్గాలకు ఆర్థిక లబ్ధి చేకూర్చే నవరత్నాలు కార్యక్రమం అమలు చేశామన్నారు. చిన్నారుల చదువుకు ఆటంకం కలగకూడదని అమ్మ ఒడి పథకాన్ని అమలు చేశామన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు బైజూన్ కంటెంట్‌తో టాబ్‌లు ఇచ్చామన్నారు. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా మార్చే కృషి జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మీడియం వలన విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీ పడే పరిస్థితి తెచ్చామని గవర్నర్ వెల్లడించారు. విద్యారంగంపై రూ.73,427 కోట్లు ఖర్చు చేశామని, నాడు నేడు పథకంలో మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. ఇంత వరకూ గోరుముద్ద కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశామని, విద్యాకానుక కింద రూ.3,367 కోట్లు ఖర్చు చేశామని, 8, 9 తరగతి పిల్లలకు 9.52 లక్షల ట్యాబ్లు పంపిణీ చేశామని వివరించారు.

వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ

అందరికీ ఆరోగ్యం బాగుండాలని వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పేదలకూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు నిర్వహించటమే కాదు, చికిత్స నదుపాయాలు కల్పించామని, రాష్ట్రంలో 10,132 విలేజీ హెల్త్ క్లీనిక్లు స్థాపించామని, 53 ఏరియా ఆసుపత్రులు, తొమ్మిది జిల్లా ఆసుపత్రుల్లో వసతులను మెరుగు పర్చామని, 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించామని, ఫ్యామిలీ డాక్టర్ పథకంలో 3.03 కోట్ల ఓపీ సేవలు అందించామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచామని గవర్నర్ పేర్కొన్నారు.

రైతులకు పూర్తి భరోసా

వ్యవసాయ రంగంపై ప్రసంగిస్తూ రాష్ట్రానికి వెన్నుముక లాంటి రైతులకు భరోసా కల్పించామని, రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకూ 53.53 లక్షల మంది రైతులకు రూ.33,000 వేల కోట్లు రైతు భరోసాలో పంపిణీ చేశామని, 54.75 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్లు బీమా క్లెయిమ్ లు ఇప్పించామని, తుపాన్ కు నష్టపోయిన రైతులకు రూ.347 కోట్లు చెల్లించామని గవర్నర్ అబ్దుల్ నజీర్ వివరించారు. మహిళ సాధికారిత, శిశుసంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపించామని, వైఎస్ఆర్ ఆసరా కింద 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 లక్షల కోట్లు పంపిణీ చేశానని, 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది చిన్నారులకు లబ్ధి చేకూరేలా 55.607 అంగన్ వాడీ కేంద్రాలను నిర్వహించామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కిందట 66.34 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్ఆర్ సున్నా వడ్డీకి రూ.4,900 కోట్లు, వైఎన్ఆర్ చేయూతకు రూ.14,129 కోట్లు, కాపు నేస్తం కింద రూ.2,029 కోట్లు, ఈబీసీ నేస్తం పథకంలో రూ.1,257 కోట్లు ఇచ్చామన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం.. నిర్వాసితులకు పునరావాసం

రూ.925 కోట్లు గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఖర్చు చేశాం.కర్నూలులో 77 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకున్నామని. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్ కొన్ని రోజుల్లోనే పూర్తిచేస్తాం. కుప్పం నియోజకవర్గానికి కుప్పం బ్రాంబ్ కెనాల్‌ను పూర్తిచేస్తాం. 9 డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను వివిధ జిల్లాల్లో కేటాయించాం. 13 జిల్లాలద్వారా పాలన ప్రజలకు వెళ్లింది. 4000 గ్రామల్లో ఇప్పటికే వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూక్కు భూరక్షకింద 100 సంత్సరాల తరువత సర్వే నిర్వహించాం. ఏదైనా సంక్షేమ పథకం అర్హులకు అందకపోతే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వెళ్లి వారికి అందించాం.

బాపూజీ మాటలతో..

చివరగా.. "సమాజం పురోగతి అత్యంత దుర్బలమైన, బలహీనుల స్థాయిని బట్టి నిర్ణయించబడాలి. అభివృద్ధి అంచులో నిలబడ్డ వారిని ఇతరుల స్థాయికి తీసుకురావాల్సి ఉంది" అని మహాత్మాగాంధీ మాటల్లో వివరించిన గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు. గవర్నర్ స్పీచ్ ముగిసిన తరువాత జై జగన్ అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలోనే నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగం ముగి

పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు ఎనిమిది సీట్లు కేటాయించాలి

-బిఆర్ఎస్ , కాంగ్రెస్, బీజేపీ రాజకీయ పార్టీ లకు బూరుగుపల్లి వినతి పత్రాలు



హైదరాబాద్ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలంగాణ భవన్, బి ఆర్ స్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఇం చార్జి శ్రీనివాస్ రెడ్డి,గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి లనుకలిసి పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు ఎనిమిది సీట్లు కేటాయిం చాలని, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యం లో వినతి పత్రాలు అందజేసారూ. అనంతరం మీడియాతో బూరుగుపల్లి కృష్ణ యాద వ్ మాట్లాడుతూఅని రాజ కీయ పార్టీలు సామాజిక న్యాయ స్పూ ర్తి ఓకి విరు ద్ధంగా, బీసీలను రాజకీ యంగా అణచి వేస్తున్నాయని , జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ ఆర్థిక, రాజకీ య, పారిశ్రామిక, ఉపాధి, రాజకీయ రంగాలలో సమాన వాట కల్పించాల ని, బీసీలకు అత్యధిక సీట్లు కేటాయిం చిన రాజకీయ పార్టీకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమ లో బీసీ సేన నాయ కులు ఆకుల శ్రీనివాస్, శివ రాములు, వెంకటేష్ యాదవ్, సె లేటి వెంకటేష్, గొడుగు నరసింహులు, మౌలానా పాల్గొన్నారు

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలడం ఖాయం

-విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఆరోపిం చారు వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి. రాష్ట్రపతి ప్రసంగం పై రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, ఏపీకి కాంగ్రెస్ విలన్ గా మారిందని అశ్వాసయంగా రాష్ట్రాన్ని విభజించిందని ధ్వజమెత్తారు ఇప్పటికే ఎపిలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ దేశంలో సైతం కనిపించకుండా పోనుందని హాట్ కామెంట్స్ చేశారు. ఏపీలో ఆ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ధ్వజమెత్తారు. 2029 లో కూడా తాను ఎంపీగా ఉంటానని. అప్పుడు కాంగ్రెస్ కు ఒక్క ఎంపీ కూడా ఉండరన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవుతుందన్నారు. కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్ కు అలవాటు అని మండిపడ్డారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించారని ఈ విషయాన్ని చరిత్ర మరువదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కంటితుడుపు హామీ ఇచ్చిందని, . ఏపీ కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.

ఏపిలో వేగంగా మారిపోతున్న రాజకీయ పరిణామాలు

వైసీపీని వీడిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్..
-వై నాట్ 175 నినాదం తప్పు..
-ఇసుక విధానం సరైంది కాదు..
- ఆ పార్టీ అధినేత జగన్‌పై సంచలన కామెంట్స్

అమరావతి, ఫిబ్రవరి 05 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ;: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. తాజాగా వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.. ఆ పార్టీపై, ఆ పార్టీ అధినేత జగన్‌పై సంచలన కామెంట్స్ చేశారు. వైసీపీ కోసం తాను ఎంతో పని చేశానని, పెడన వెళ్లిన ఒక నాయకుడు తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు వసంత కృష్ణ ప్రసాద్. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి చెప్పినా.. చర్యలు తీసుకోలేదని ఫైర్ అయ్యారు. ఇదే అంశంపై సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన వసంత కృష్ణ ప్రసాద్.. పార్టీలో తాను ఎదుర్కొన్న అసాధారణ పరిస్థితులపై నిప్పులుచెరిగారు. లాక్‌డౌన్‌లో కూడా తాను ప్రజల కోసమే పని చేశానని అన్నారు. సొంత పార్టీ నేతలే తన వెనుక గోతులు తవ్వుతూ.. తన ప్రత్యర్థి ఉమతో చేతులు కలిపారని ఆరోపించారు. లక్ష లారీల మట్టిని కొత్తూరు తాడేపల్లి నుంచి తరలించారని, దానికి తనను బాధ్యుడిని చేసి వార్తలు రాశారని అన్నారు.

ఇసుక విధానం సరైంది కాదు..

ఇసుక విధానం కరెక్ట్ కాదని చెబితే.. తాను చూస్తానని జగన్ చెప్పినట్లు వెల్లడించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. ఇసుక విధానం వల్ల లక్షల మంది కార్మికులు ఇబ్బంది పడ్డారని, ఇసుక పాలసీలో తప్పంతా జగన్‌దేనని అన్నారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే లకు సంబంధం లేదని పేర్కొన్నారు వసంత కృష్ణ ప్రసాద్. మద్యం పాలసీలో కూడా అనేక లోటు పాట్లు ఉన్నాయన్నారు. రాజధాని మార్పును వ్యతిరేకించాననే కారణంగా సొంత పార్టీ నేతలే తనపై మాటల దాడి చేయించారని ఆరోపించారు వసంత కృష్ణ ప్రసాద్.

మాట తప్పాం.. మడమ తిప్పాం..

పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల్లో చదును చేయిస్తే బిల్లులు రాలేదని ఆరోపించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. మాట తప్పాం.. మడమ తిప్పాం అనేది నిజమని వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. ప్రజలు కూడా పథకాల కన్నా అభివృద్ధి కోరుకున్నారని అన్నారు. గడపగడపకూ వెళితే.. ప్రజలు తమను నిలదీశారని అన్నారు. జగన్ వల్లే తాము ఎమ్మెల్యేగా గెలిచామన్న వసంత కృష్ణ ప్రసాద్.. ఇప్పుడు అదే జగన్ తమను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టారని విమర్శించారు. వైసీపీ నాయకులు కాంట్రాక్టు పనులు చేస్తే వారికి బిల్లులు ఇవ్వలేదని ఆరోపించారు వసంత కృష్ణ ప్రసాద్. అభివృద్ధి, సంక్షేమం పట్ల సమతుల్యత సాధించలేదన్నారు.

వై నాట్ 175 నినాదం తప్పు..

వై నాట్ 175 అనే నినాదమే పెద్ద తప్పు అని విమర్శించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. అత్యధిక స్థానాలు రావాలని కోరుకోవాలే తప్ప.. ప్రత్యర్థి పార్టీకి స్థానం లేదనుకుంటే ఎలా? అని ప్రశ్నించారు. దివంగత నేత వైఎస్ఆర్ కూడా ఎప్పుడూ ఇంత ఘోరంగా ఆలోచించలేదన్నారు. ఎమ్మెల్యేగా సీఎం ను కలవాలంటే తనకు పెద్ద టాస్కేనని చెప్పిన వసంత కృష్ణ ప్రసాద్.. ఈ ఐదేళ్లల్లో సీఎంను నేరుగా నాలుగు సార్లు మాత్రమే కలిసే అవకాశం ఇచ్చారన్నారు.

సీనియర్లకు మంత్రి పదవి ఇవ్వలేదు..

పార్థసారథి వంటి సీనియర్లకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్. అర్హత లేని వ్యక్తులకు మంత్రి పదవి ఇచ్చి, జిల్లాను వారి చేతిలో పెట్టారని విమర్శించారు. అభివృద్ధి పనులకు విపక్ష ఎంపీలే నిధులు ఇచ్చారని చెప్పారు. స్పిన్నింగ్ పరిశ్రమకు ఇన్సెంటీవ్‌లు కూడా రాలేదన్నారు. ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లినా.. నిధులు రాలేదన్నారు.

వైఎస్ఆర్ పాలనకు, జగన్ పాలనకు పోలికే లేదు..

దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనకు, జగన్ పాలనకు కనీసం పోలికే లేదని వ్యాఖ్యానించారు కృష్ణ ప్రసాద్. మద్దాల గిరి, జోగి రమేష్, తనకు మాత్రమే ఇన్సెంటీవ్స్ ఇస్తామన్నారని, అదీ జరగలేదన్నారు. తన మనసు విరిగిపోయిందని, అందుకే వైసీపీని వీడినట్లు వెల్లడించారు కృష్ణ ప్రసాద్. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు మైలవరం ఎమ్మెల్యే. వైసీపీ వై నాట్ 175 అంటోందని, రేపు ఏ పార్టీ అయినా అధికారంలోకి రావొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ, వైసీపీకి మాత్రం తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు కృష్ణ ప్రసాద్.

షర్మిలనే వదల్లేదు..

ఎవరు వైసీపీని వ్యతిరేకించినా.. వారిపై వ్యక్తిగత దూషణలు చేయిస్తున్నారని ఆరోపించారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్. షర్మిలనే వదలకుండా బూతులు తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు తనపై చాలా గ్రాఫిక్స్, ఫేక్ న్యూస్ వండి వార్చుతారని అన్నారు. తన వ్యక్తిత్వ హననం చేస్తారని అన్నారు. ఎవరు ఏం చేసినా.. తాను బెదరనని తేల్చి చెప్పారు. తాను ఇప్పటికీ వైసీపీకి రాజీనామా చేయలేదని, పార్టీకి మాత్రమే దూరంగా ఉన్నానని అన్నారు.

త్వరలోనే రాజకీయ నిర్ణయం..

ప్రస్తుతానికి తాను ఏ పార్టీలోకి వెళ్లడం లేదని, త్వరలోనే ఎటు వెళతాననే విషయాన్ని, రాజకీయ భవిష్యత్‌ను ప్రకటిస్తానని చెప్పారు వసంత కృష్ణ ప్రసాద్. తనకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, జనసేన నుంచి ఆహ్వానాలు అందాయని, ఎందులో చేరాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. త్వరలోనే ప్రకటిస్తానని చెప్పారు కృష్ణ ప్రసాద్. దేవినేని ఉమ తనపై చేసిన విమర్శలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. కొత్తూరు తాడేపల్లిలో తవ్వకాల విషయంలో అజయ్ అనే వ్యక్తికి ఎవరు అండగా ఉన్నారు? అని ప్రశ్నించారు మైలవరం ఎమ్మెల్యే. విటిపియన్ ఫ్లయాష్ అక్రమ రవాణాపైనా విచారణ జరిపించాలని కోరుతున్నానని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు తనపై వేలు పెట్టి చూపుతున్నాయని, కానీ, ఈ రవాణా చేసే డ్రైవర్లకు విషయం మొత్తం తెలుసునని అన్నారు. రాజమండ్రి వాళ్లు ఇక్కడ మిషన్ లు ఎలా పెట్టారని ప్రశ్నించారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్. కొత్తూరు తాడేపల్లిలో లక్షల లారీల మట్టి వెళ్లిందని, స్థానిక ఎమ్మెల్యేగా తాను ఫిర్యాదు చేసినా చర్యలు లేవన్నారు. తహశీల్దార్లు కూడా వారు చెప్పినట్లే పని చేశారని ఆరోపించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. వీటిపై విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

పగలు, రాత్రి కష్టపడి తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పం మోదీకి ఉంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు అస్సాంలోని గౌహతిలో రూ. 11, 000 కోట్ల విలువైన పథకాలకు శంకుస్థాపన చేశారు. గౌహతిలో స్పోర్ట్స్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనెక్టివిటీని పెంపొందించే ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 11,000 కోట్ల రూపాయల విలువైన పథకాలకు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేసేందుకు మా కామాఖ్య ఆశీర్వాదంతో ఈరోజు అస్సాంలో ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి అభివృద్ధి ప్రాజెక్టులు ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఆగ్నేయాసియాలోని పొరుగు దేశాలకు అస్సాం కనెక్టివిటీని పెంచుతాయని, అలాగే పర్యాటక రంగంలో ఉపాధిని పెంచుతుందని, రాష్ట్రంలోని క్రీడా ప్రతిభకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు. నేటి అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా రాష్ట్రంలో వైద్య విద్య మరియు ఆరోగ్య సంరక్షణ రంగానికి విస్తరణ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. నేటి అభివృద్ధి ప్రాజెక్టు కోసం అస్సాం మరియు ఈశాన్య ప్రాంత ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు తనకు ఘన స్వాగతం పలికిన గౌహతి పౌరులకు ధన్యవాదాలు తెలిపారు.

తాను ఇటీవల అనేక పుణ్యక్షేత్రాలను సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఈరోజు మా కామాఖ్యకు చేరుకున్నందుకు, మా కామాఖ్య దివ్య లోక్ పరియోజనకు శంకుస్థాపన చేసినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్ట్ కాన్సెప్ట్, పరిధిని వెలుగులోకి తెస్తూ, ఇది పూర్తి అయిన తర్వాత, ఇది భక్తులకు మరింత సౌలభ్యం, సౌకర్యాన్ని పెంచుతుందని, అలాగే పాదచారులకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలియజేసారు. "మా కామాఖ్య దర్శనం కోసం భక్తుల రద్దీ పెరగడంతో ఈశాన్య ప్రాంతంలో అస్సాం పర్యాటకానికి గేట్‌వే అవుతుంది", అని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ కృషిని ప్రశంసిస్తూ ప్రధాన మంత్రి అన్నారు.

భారతీయ పుణ్యక్షేత్రాలు, దేవాలయాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ ప్రదేశాలు వేల సంవత్సరాలుగా మన నాగరికత చెరగని గుర్తుగా నిలుస్తాయని, భారతదేశం ఎదుర్కొన్న ప్రతి సంక్షోభాన్ని ఎలా నిలబెట్టుకుందో చూపుతుందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. పూర్వం సుభిక్షంగా ఉన్న నాగరికతలు ఇప్పుడు శిథిలావస్థలో ఎలా ఉన్నాయో మనం చూశాం. స్వాతంత్ర్యానంతర ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరి స్వంత సంస్కృతి, గుర్తింపు గురించి సిగ్గుపడే ధోరణిని ప్రారంభించాయని మరియు భారతదేశంలోని పవిత్ర స్థలాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాయని ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. 'వికాస్' (అభివృద్ధి) మరియు 'విరాసత్' (హెరిటేజ్) రెండింటిపై దృష్టి సారించే విధానాల సహాయంతో గత 10 సంవత్సరాలలో దీనిని సరిదిద్దామని ఆయన అన్నారు. అస్సాం ప్రజలకు ఈ విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, రాష్ట్రంలోని చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రదేశాలను ఆధునిక సౌకర్యాలతో అనుసంధానం చేయడం, ఈ ప్రదేశాలను సంరక్షించడం మరియు అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి వాటి ప్రాముఖ్యతను ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. ఐఐటీ, ఐఐఎం వంటి ప్రముఖ విద్యాసంస్థల విస్తరణను గమనించిన ఆయన, అంతకుముందు పెద్ద నగరాల్లో మాత్రమే వీటిని ఏర్పాటు చేసేవారని అన్నారు. అయితే, ఇప్పుడు ఐఐటీలు, ఐఐఎంలు, ఏఐఐఎంల నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించింది, అస్సాంలో మొత్తం వైద్య కళాశాలల సంఖ్య అంతకుముందు 6గా ఉంది, ఇది 12కి పెరిగింది. రాష్ట్రం క్రమంగా క్యాన్సర్ చికిత్సకు ఈశాన్యంలో కేంద్రంగా మారుతుందని ఆయన నొక్కి చెప్పారు.

పేదల కోసం 4 కోట్ల పక్కా గృహాలు నిర్మించడం, ఉజ్వల యోజన కింద కుళాయి కనెక్షన్లు, విద్యుత్, వంటగ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ కింద టాయిలెట్ల నిర్మాణం వంటి అంశాలను ప్రస్తావిస్తూ "సౌలభ్యం జీవనం ప్రస్తుత ప్రభుత్వ ప్రధానాంశం" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. వారసత్వంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల భారతదేశంలోని యువతకు భారీ ప్రయోజనం చేకూరిందని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దేశంలో పర్యాటకం మరియు తీర్థయాత్రల పట్ల పెరుగుతున్న ఉత్సాహాన్ని గమనించిన ప్రధాన మంత్రి, కాశీ కారిడార్ పూర్తయిన తర్వాత వారణాసిలో రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ గురించి తెలియజేశారు. "గత సంవత్సరంలో, 8.50 కోట్ల మంది ప్రజలు కాశీని సందర్శించారు, 5 కోట్ల మందికి పైగా ఉజ్జయిని మహాకల్ లోక్‌ను సందర్శించారు, మరియు 19 లక్షల మందికి పైగా భక్తులు కేదార్ధామ్‌ను సందర్శించారు" అని ఆయన తెలియజేశారు. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ తర్వాత గడిచిన 12 రోజుల్లో అయోధ్యలో 24 లక్షల మందికి పైగా ప్రజలు వీక్షించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మా కామ్ఖ్య దివ్య లోక్ పరియోజన పూర్తయిన తర్వాత ఇక్కడ కూడా అలాంటి దృశ్యం ఆవిష్కృతమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

రిక్షా నడిపే వారయినా, టాక్సీ డ్రైవర్ అయినా, హోటల్ యజమాని అయినా లేదా వీధి వ్యాపారులైనా సరే, యాత్రికులు మరియు భక్తుల రాకతో పేదలకు కూడా జీవనోపాధి పెరుగుతుందని, ఈ ఏడాది బడ్జెట్‌లో పర్యాటకంపై ప్రభుత్వం దృష్టి సారించిన విషయాన్ని ప్రధాని తెలియజేశారు. "చారిత్రక సంబంధమైన ప్రదేశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాలను ప్రారంభించబోతోంది", ఈ విషయంలో ఈశాన్య రాష్ట్రాల ముందు ఉన్న అనేక అవకాశాలను హైలైట్ చేస్తూ ప్రధాని మోదీ అన్నారు. అందువల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని చెప్పారు.

గత 10 సంవత్సరాలలో ఈశాన్యంలో పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో ఉందని ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఇంతకు ముందు ఈ ప్రాంత అందం ఉన్నప్పటికీ, హింసాకాండ మరియు వనరుల కొరత కారణంగా పర్యాటకుల సంఖ్య చాలా తక్కువగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు చూపిన నిర్లక్ష్యానికి ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు ప్రయాణించడానికి గంటల సమయం పట్టే ప్రాంతంలో వాయు, రైలు మరియు రోడ్డు కనెక్టివిటీ పేలవంగా ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం, రాష్ట్ర స్థాయిలో డబుల్ ఇంజన్ ప్రభుత్వమే కారణమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

పేదలు, మహిళలు, యువత మరియు రైతులకు ప్రాథమిక సౌకర్యాల హామీని ప్రస్తావిస్తూ "మోదీ హామీ అంటే నెరవేరే హామీ" అని ప్రధాని అన్నారు. వివికసిత భారత్ సంకల్ప్ యాత్ర, ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారికి లబ్ధి చేకూర్చేందుకు ఉద్దేశించిన 'మోదీ హామీ వాహనం' గురించి ఆయన ప్రస్తావించారు. "దేశవ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది ప్రజలు వికాస్ భారత్ సంకల్ప్ యాత్రలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో అస్సాం ప్రజలు కూడా దాని ప్రయోజనాలను పొందారు, " అని అన్నారాయన. కేంద్రం విజన్‌ను పంచుకుంటూ, ప్రతి పౌరుడి జీవితాలను సరళీకృతం చేయాలని ప్రధాన మంత్రి ధృవీకరించారు, ఈ నిబద్ధత ఈ సంవత్సరం బడ్జెట్ ప్రకటనలలో కూడా ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం మౌలిక సదుపాయాల కోసం రూ. 11 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ప్రతిజ్ఞ చేసింది, మౌలిక సదుపాయాలపై ఈ రకమైన వ్యయం మరింత ఉపాధిని సృష్టించి అభివృద్ధికి ఊపందుకుంటుంది. 2014కి ముందు గత 10 ఏళ్లలో అస్సాంలో మొత్తం మౌలిక సదుపాయాల బడ్జెట్ రూ. 12 లక్షల కోట్లుగా ఉందని కూడా ఆయన స్పష్టం చేసారు.

ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరాపై గత 10 సంవత్సరాలలో ప్రభుత్వం ఉద్ఘాటించిన విషయాన్ని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. కోటి కుటుంబాలకు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సహాయం చేసే రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ ప్రారంభంతో విద్యుత్ బిల్లులను సున్నాకి తగ్గించాలని ఈ ఏడాది బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయం గురించి ఆయన తెలియజేశారు. "దీనితో, వారి విద్యుత్ బిల్లు కూడా సున్నా అవుతుంది మరియు సాధారణ కుటుంబాలు తమ ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సంపాదించగలుగుతారు" అని ఆయన తెలిపారు.

దేశంలో 2 కోట్ల లఖ్‌పతి దీదీలను సృష్టించే హామీని దృష్టిలో ఉంచుకుని, గత ఏడాది ఈ సంఖ్య 1 కోటికి చేరుకుందని, ఈ ఏడాది బడ్జెట్‌లో ఇప్పుడు 3 కోట్ల లఖపతి దీదీలను లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రధాని మోదీ తెలియజేశారు. దీంతో అసోంకు చెందిన లక్షలాది మంది మహిళలు కూడా లబ్ధి పొందుతారని తెలిపారు. స్వయం సహాయక సంఘాలతో సంబంధం ఉన్న మహిళలందరికీ కొత్త అవకాశాలను మరియు ఆయుష్మాన్ పథకంలో అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లను చేర్చడాన్ని కూడా ఆయన స్మరించారు.

"మోదీకి రాత్రింబగళ్లు పనిచేసి, ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పం ఉంది", మోడీ హామీపై ఈశాన్య రాష్ట్రాలు విశ్వాసం కలిగి ఉన్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. అసోంలోని ఒకప్పుడు అల్లకల్లోలంగా ఉన్న మరియు హింసాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో శాశ్వత శాంతి నెలకొల్పడం మరియు రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాల పరిష్కారం గురించి ఆయన ప్రస్తావించారు. "ఇక్కడ 10 కంటే ఎక్కువ ప్రధాన శాంతి ఒప్పందాలు సంతకం చేయబడ్డాయి", గత కొన్ని సంవత్సరాలుగా ఈశాన్య ప్రాంతంలోని వేలాది మంది యువత హింసా మార్గాన్ని విస్మరించి అభివృద్ధిని ఎంచుకున్నారని ఆయన తెలియజేశారు. వీరిలో అస్సాంకు చెందిన 7,000 మందికి పైగా యువత కూడా ఆయుధాలను వదులుకున్నారని, దేశాభివృద్ధిలో భుజం భుజం కలిపి నిలబడతామని ప్రతిజ్ఞ చేశారన్నారు. అనేక జిల్లాల్లో ఏఎఫ్ఎస్పీఏ ఎత్తివేతను ఎత్తిచూపిన ఆయన.. హింసాకాండకు గురైన ప్రాంతాలు నేడు ప్రభుత్వ సహకారంతో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

లక్ష్యాలను ఏర్పరచుకోవడం ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు మరియు గత ప్రభుత్వాలకు లక్ష్యాలు లేవని, కష్టపడి పనిచేయడంలో విఫలమయ్యాయని నొక్కి చెప్పారు. తూర్పు ఆసియా మాదిరిగానే ఈశాన్య ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉత్తర, తూర్పు ఆసియాలో విస్తరించిన కనెక్టివిటీని సులభతరం చేయాలని అతను అన్నారు. దక్షిణాసియా ఉపప్రాంతీయ ఆర్థిక సహకారం కింద రాష్ట్రంలోని అనేక రహదారులు ఈశాన్య ప్రాంతాలను వాణిజ్య కేంద్రంగా మారుస్తూ అప్‌గ్రేడ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈశాన్య ప్రాంతంలోని యువత తూర్పు ఆసియా తరహాలో తమ ప్రాంత అభివృద్ధికి సాక్షిమివ్వాలనే ఆకాంక్షను ప్రధాన మంత్రి గుర్తించి, ఈ కలను సాకారం చేయాలనే తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం మరియు దాని యొక్క సంతోషకరమైన మరియు సంపన్నమైన జీవితమే లక్ష్యమని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. నేడు జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ ప్రధాన కారణం పౌరులే. "ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం. లక్ష్యం విక్షిత్ భారత్ 2047", అస్సాం మరియు ఈశాన్య రాష్ట్రాలు పోషించాల్సిన భారీ పాత్రను పునరుద్ఘాటిస్తూ ప్రధాన మంత్రి ముగించారు. ఈ కార్యక్రమంలో అస్సాం గవర్నర్ శ్రీ గులాబ్ చంద్ కటరాయ్, అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ మరియు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు, ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

తీర్థయాత్రలను సందర్శించే ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడం ప్రధాన మంత్రి కీలకమైన అంశం. ఈ ప్రయత్నంలో మరో దశలో, ప్రధానమంత్రి శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టులలో మా కామాఖ్య దివ్య పరియోజన (మా కామాఖ్య యాక్సెస్ కారిడార్) కూడా ఉంది, ఇది ఈశాన్య ప్రాంతానికి ప్రధానమంత్రి అభివృద్ధి చొరవ కింద మంజూరు చేయబడింది. ఇది కామాఖ్య ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందిస్తుంది.

3400 కోట్లకు పైగా విలువైన బహుళ రోడ్ల అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. దీని కింద 38 వంతెనలతో సహా 43 రోడ్లు దక్షిణాసియా సబ్‌రీజినల్ ఎకనామిక్ కోఆపరేషన్ కారిడార్ కనెక్టివిటీలో భాగంగా అప్‌గ్రేడ్ చేయబడతాయి. డోలాబరీ నుండి జముగురి మరియు బిస్వనాథ్ చారియాలీ నుండి గోహ్పూర్ వరకు నాలుగు వరుసల ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు ఇటానగర్‌కు కనెక్టివిటీని మెరుగుపరచడానికి మరియు ప్రాంతం మొత్తం ఆర్థికాభివృద్ధిని పెంచడానికి సహాయపడతాయి. ఈ ప్రాంతం అద్భుతమైన క్రీడా సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను పెంచడానికి ప్రధాన మంత్రి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టులలో చంద్రాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా స్టేడియం, నెహ్రూ స్టేడియంను ఫిఫా స్టాండర్డ్ ఫుట్‌బాల్ స్టేడియంగా అప్‌గ్రేడ్ చేయడం వంటివి ఉన్నాయి.

గౌహతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఇంకా, కరీంగంజ్ లోమెడికల్ కాలేజీ అభివృద్ధికి శంకుస్థాపన కూడా చేశారు.

ఆర్టీసీ బస్సు బోల్తా- నలుగురికి గాయాలు..

ఆదిలాబాద్, ఫిబ్రవరి 5:ఆదిలాబాద్ జిల్లాలోని తాంసీ మండల పరిధిలో రోడ్డు ప్రమాదం సంభవించింది. చర్లపల్లి గ్రామ సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న టీఎస్ ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే అదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టిసి బస్సు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ నుండి ఝరి పూనగూడ కు ప్రయాణికులతో వెళ్తూ చర్లపల్లి ఝరి గ్రామాల మధ్య అదుపు తప్పి బోల్తా పడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో నలుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని అదిలాబాద్ రిమ్స్ కు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. డ్రైవర్ కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిలో పేందూర్ శంకర్ కటకం గంగమ్మలకు డ్రైవర్ అజయ్ కు తీవ్ర గాయాలు కాగా రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు

ఐఐటీ ఢిల్లీలో జరిగిన "డిజిటల్ ఇండియా ఫ్యూచర్ ల్యాబ్స్ సమ్మిట్ 2024" ప్రారంభ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:ఐఐటీ ఢిల్లీలో జరిగిన "డిజిటల్ ఇండియా ఫ్యూచర్ ల్యాబ్స్ సమ్మిట్ -2024" ప్రారంభ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఇన్ ట్రాన్స్(ఇన్ ట్రాన్స్) ప్రోగ్రామ్ కింద సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీడాక్) పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన థర్మల్ కెమెరా, సీఎంఓఎస్ కెమెరా, ఫ్లీట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ మూడు సాంకేతిక ఆవిష్కరణలను 12 పరిశ్రమలకు బదిలీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో సంకల్పించిన వికసిత్ భారత్ ఏ2047 యొక్క ఇన్నోవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ థీమ్ వైపు ఇదో ముందడుగు.

కృత్రి మ మేధస్సు ఆధారిత విశ్లేషణలను అమలు చేయడానికి థర్మల్ స్మార్ట్ కెమెరా అంతర్నిర్మిత డీపీయూని కలిగి ఉంది. స్వదేశీ సాంకేతికత స్మార్ట్ నిటీలు, పరిశ్రమలు, రక్షణ, ఆరోగ్యం తదితర అంశాలతో సహా బహుళ డొమైన్‌లలోని అప్లికేషన్‌ల కోసం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కెమెరా యొక్క ఫీల్డ్ ఇంప్లిమెంటేషన్, టెస్టింగ్ మరియు ధ్రువీకరణ రోడ్ ట్రాఫిక్ అప్లికేషన్‌ల కోసం జరిగింది.

ఇండస్ట్రియల్ విజన్ సెన్సార్ తిఎఎా 10ఉతిణఇ అనేది సీఎంఓఎస్ ఆధారిత విజన్ ప్రాసెసింగ్ సిస్టమ్, ఇది తరువాతి తరం పారిశ్రామిక యంత్ర విజన్ అప్లికేషన్‌లను నిర్వహించడానికి శక్తివంతమైన ఆన్-బోర్డ్ కంప్యూటింగ్ ఇంజిన్‌తో ఉంటుంది.

ఫ్లెక్స్‌ఫ్లీట్ కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడం మరియు ఫ్లీట్ ఆపరేటర్లు మరియు ట్రాన్సిట్ ఏజెన్సీల సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. వెహికల్ లొకేషన్ ట్రాకింగ్‌తో పాటు, ఓవర్ స్పీడ్, జియోఫెన్స్, ఇగ్నిషన్, ఐడిల్, హాల్ట్ మరియు ర్యాష్ డ్రైవింగ్ వంటి విభిన్న పరిస్థితుల కోసం ఇది హెచ్చరికలను అందిస్తుంది. వ్యక్తిగతీకరించిన ట్రాన్సిట్ రూట్ గైడెన్స్ సిస్టమ్ అనేది ప్రయాణీకుల కోసం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన మొబైల్ యాప్. ఇది ప్రయాణికులకు తనకు నచ్చిన అత్యంత సమర్థవంతమైన లేదా వ్యక్తిగతీకరించిన మార్గాలను ఎంచుకునే అవకాశాన్ని అందిస్తుంది. హెడ్‌వే విశ్వసనీయత కోసం కార్యాచరణ వ్యూహాలు ట్రాన్సిట్ ఆపరేటర్‌ల కోసం డైనమిక్ షెడ్యూలింగ్ డెసిషన్ సపోర్ట్ టూల్‌గా ఉపయోగపడుతుంది. బస్సు బంచింగ్ యొక్క సందర్భాలను తగ్గించడం ద్వారా పబ్లిక్ ట్రాన్సిట్ సేవల విశ్వసనీయతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ ఉ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు జల్ శక్తి రాష్ట్ర మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో సాంకేతికత బదిలీ చేయబడిన పత్రాల మార్పిడి జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి సునీతా వర్మ, జీసీ ఆర్ అండ్ డీలో ఈ అండ్ ఐటీ, ఈ. మగేష్, డీజీసీడాక్; ఏ కలైసెల్వన్, డైరెక్టర్ - సీడాక్ త్రివేంద్రం; ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, పరిశ్రమల సీఈవోలు, సీటీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ.. వీగిన అవిశ్వాసం..

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణలో ఎక్కడ చూసినా అవిశ్వాస తీర్మానంపైనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలు చోట్ల మున్సిపల్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది. ఏ కౌన్సిలర్ ఎటు ఓటు వేస్తాడో తెలియకుండా ఉంది. ఈ అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా కాంగ్రెస్‌కే ఫేవర్‌గా జరుగుతున్నాయి. నేడు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టడం జరిగింది. ఈ అవిశ్వాస పరీక్షలో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ తగిలింది.అవిశ్వాసం నెగ్గే మ్యాజిక్ ఫిగర్ లేకపోవడంతో అవిశ్వాసం వీగింది. అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో శిరీష ప్రకటించారు. దీంతో దమ్మాలపాటి తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొద్ది రోజుల క్రితం మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటిపై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇల్లందు పురపాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది. కాగా.. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు ఉండటంతో అవిశ్వాసం వీగిపోయింది.

మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆందోళన..

అవిశ్వాస తీర్మానానికి ముందు.. పెద్ద రచ్చే జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ కౌన్సిలర్లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆందోళనకు దిగారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలన్నారు. అధికార బలంతో తమ పార్టీ కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని.. అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి అరగంట సమయం ఇచ్చారు. అయినా కూడా వారు రాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయింది

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి.. ఎప్పుడైనా కూలొచ్చు : శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5: గత రెండు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనే బెటర్ అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. నారాయణ పేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.

ఆసరా లబ్దిదారులు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్యహించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సర్కార్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి రేవంత్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు సమయానికి పడ్డాయని దాంతో రైతులు, ఆసరా లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోతుందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు మాస్కులు బ్యాండ్ డ్రెస్సులు, డిన్నర్ సెట్ పంపిణి

రంగా రెడ్డి ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రంగా రెడ్డి పెంజర్ల జిల్లా పరిషత్ గ్రామం ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు మామిడి సత్యనారాయణ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు భీమిరెడ్డి రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్ పెంజర్ల పాఠశాలలో విద్యార్థులకు గన్ని బ్యాగ్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నులు మాస్కులు బ్యాండ్ డ్రెస్సులు, డిన్నర్ సెట్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జగదీశ్వర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ మల్ రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన డం జరిగిందని మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ తెలియజేశారు.

జాతీయ పోలీసు స్మారకంలో ఆర్‌పిఎఫ్ నెలరోజుల పాటు నిర్వహించే కార్యక్రమ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:జాతీయ భద్రతను నిర్వర్తిస్తూ తమ ప్రాణాలను త్యాగం చేసిన సిపిఒలు/ సిఎపిఎఫ్‌లు/ రాష్ట్ర పోలీసు సిబ్బందిని గౌరవించే జాతీయ కృషిలో భాగమే ఢిల్లీలోని నేషనల్ పోలీస్ మెమోరియల్ (ఎన్‌పిఎం- జాతీయ పోలీసు స్మారకం). సరిహద్దులలోనూ, లోతట్టు ప్రాంతాలలో తీవ్రవాదం, ఉగ్రవాదం, నేరాలపై పోరాడే సమయంలోనూ, శాంతి భద్రతలు, జాతీయ ఆస్తులను కాపాడడం, విపత్తుల నివారణ తదితరాలను నిర్వహించే మన పోలీసులకు ఒక ఘన నివాళిగా ఈ స్మారకం నిలుస్తుంది.

ఎన్‌పిఎం ప్రతివారాంతంలో పోలీసు అమరవీరులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గౌరవ సూచకంగా ఒక గొప్ప వేడుకను నిర్వహించి, వారి కుటుంబ సభ్యులను సత్కరిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఒక నెలరోజుల పాటు నిర్వహించే బాధ్యతను ఒక కేంద్ర పోలీసు దళానికి రొటేషన్ పద్ధతిలో అప్పగిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 2024న రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ (రక్షణ దళం) నిర్వహిస్తోంది.

రైల్వే మంత్రిత్వ శాఖ సాయుధ దళమైన ఆర్‌పిఎఫ్ ప్రాణాలను కాపాడే, అవసరంలో ఉన్నవారికి సహాయపడుతూ మిషన్లతో పాటు, మానవ అక్రమ రవాణా, మత్తుమందార్థాల స్మగ్లింగ్‌పై పోరాడుతుంది. 2023వ సంవత్సరంలో ఈ దళం 3719 ప్రాణాలను కాపాడి, 11794 మంది పిల్లలను, ఆపదలో ఉన్న 3492 వయోజనులను రక్షించి, 1084మంది బాధితులను అక్రమ మానవ రవాణాదారుల కబంధ హస్తాల నుంచి కాపాడి, 257మంది మానవ అక్రరవాణాదారులను, 922 మత్తుపదార్థాలను అక్రమంగా రవాణా చేసేవారిని అరెస్టు చేసింది. సేవా హి సంకల్ప్ అన్న లక్ష్యంతో దళం పని చేస్తుంది.

రైల్వే ఆస్తుల భద్రతకు ఏకైక బాధ్యులుగా ఉన్న ఈ దళం ఇప్పుడు రైల్వే ప్రయాణికుల రక్షణకు కట్టుబడి ఉన్నదానిగా పరివర్తన చెందింది. ఆర్‌పిఎఫ్ అచంచలమైన అంకిత భావాన్ని గుర్తిస్తూ, ఆర్‌పిఎఫ్ సిబ్బంది శౌర్యానికి 3 రాష్ట్రపతి పోలీసు పతకాలు, 19 పోలీసు మెడల్స్ ఫర్ గ్యాలంట్రీ, విశిష్ట సేవలకు 94 రాష్ట్రపతి పతకాలు, ప్రశస్తమైన సేవలకు 942 పతకాలను ఇచ్చి గౌరవించారు.

నెలరోజుల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని గనంగా ప్రారంభిస్తూ, న్యూఢి ల్లీలోని జాతీయ పోలీసు స్మారకం వద్ద ఫిబ్రవరి 3,2024న పోలీసు స్మారకం వద్ద పుష్ప గుచ్ఛాన్ని ఉంచడం, బ్యాండ్ ప్రదర్శన, రిట్రాట్ వంటి వివిధ కార్యకలాపాలతో ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఆగ్నేయ రైల్వే ఐజి కమ్ పిసిఎస్‌సి/ ఆర్‌పిఎఫ్ శ్రీ సంజయ్ కుమార్ మిశ్రా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సవాళ్ళతో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటూ అసాధారణమైన ధైర్యానికి, పరాక్రమానికి ప్రతికలుగా అమరవీరులు ఉంటారు. భారతీయ రైల్వేలను, అందులోని ప్రయాణీకులను కాపాడేందుకు విధిలో భాగంగా తీవ్రవాదులపై, జాతి వ్యతిరేక శక్తులపై, నేరగాళ్ళతో పోరాటం చేసే సమయంలో తమ జీవితాలను త్యాగం చేసే సిబ్బంది, అధికారులతో కూడిన గొప్ప వారసత్వం ఆర్‌పిఎఫ్‌కు ఉంది. దాదాపు 1000కి పైగా ఆర్‌పిఎఫ్/ ఆర్‌పిఎస్‌ఎఫ్ సిబ్బంది తమ విధుల నిర్వహణలో అత్యున్నత త్యాగం చేశారు.

వారు చేసిన త్యాగాలకు గుర్తింపుగా, దేశంలోని నలుమూలలకు చెందిన అమరవీరుల కుటుంబాలను ఆహ్వానిస్తారు. దళ సిబ్బంది కుటుంబాలతో పాటుగా, వారు కూడా జాతీయ పోలీసు స్మారకం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటించి, ఆవరణలోని మ్యూజియంను సందర్శించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథి అమరవీరుల కుటుంబాలను సత్కరించారు. అనంతరం ఆకట్టుకునే బ్యాండ్ ప్రదర్శన జరిగింది.

ఫి బ్రవరి 2024లో ప్రతి శనివారం, ఆదివారం ఎన్‌పిఎంలో ఆర్‌పిఎఫ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని కొనసాగించనుంది.

తుమ్మల యుగంధర్‌కి ఘన సన్మానం

- అంబరన్నంటిన యుగేందర్ పుట్టినరోజు సంబరాలు

ఖమ్మం, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి): మంత్రి తుమ్మల తనయుడు, కాంగ్రెస్ నాయకుడు యుగంధర్ జన్మదిన వేడుకలను నగరంలో నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో యుగంధర్ కేకు కోశారు. కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. బైపాస్ రోడ్డు సప్తపది ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. తుమ్మల యుగేందర్ పుట్టినరోజు సందర్భంగా బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తన చేతులు మీదుగా తయారుచేసిన యుగేందర్ చిత్ర కళాకాండమును తుమ్మల యుగేందర్ కు బహూకరించడం జరిగింది. 14వ డివిజన్ మధురనగర్లో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, కమతం రామకృష్ణ ఆధ్వర్యంలో కేకు కోశారు. జన్మదిన వేడుకలలో హాజరైన కాంగ్రెస్ నాయకులు చావా నారాయణరావు, వివెంకటాయపాలెం సొసైటీ డైరెక్టర్ రావూరి సైదు బాబు, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓ.బి.సి. జిల్లా సెక్రెటరీ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు. బండి నాగేశ్వరావు, మహిళా నాయకులు జ్యోతిర్మయి, దామా స్వరూప, మేడూరి రమాదేవి, చావా ఝాన్సీ, తాళ్లూరి జ్యోతి, ముఖ్య నాయకులు మేడూరి కృష్ణారావు,చావా రాజేంద్రప్రసాద్, మందడపు రవీందర్, నాగ సైదులు, తోట ప్రసాద్, బొందల రామారావు, షేక్ చిన్న బడే సాబ్, షేక్ పెద్ద బడే సాబ్, కాంగ్రెస్ కార్యకర్తలు.తుమ్మల అభిమానులు. మధుర నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ(డోనార్) ఆధ్వర్యంలో నార్త్ - ఈస్ట్ (ఈశాన్య) సమ్మేళనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:2024 ఫిబ్రవరి 4న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో ఈశాన్య ప్రాంత సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి , సహకార శాఖ సహాయ మంత్రి శ్రీ బి.ఎల్.వర్మ, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి కుమారి ప్రతిమా భౌమిక్, కేంద్ర విదేశీ వ్యవహారాలు , విద్య శాఖల సహాయ మంత్రి శ్రీ శ్రీ రాజ్ కుమార్ రంజన్ సింగ్ పాల్గొన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈశాన్య రాష్ట్రాల్లోని వివిధ కేడర్లకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఢిల్లీలోని వివిధ సంస్థల్లో చదువుతున్న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో సహా దాదాపు 1000 మంది హాజరయ్యారు. మహిళా సాధికారతకు కృషి చేసినందుకు పద్మశ్రీ అవార్డు పొందిన శ్రీమతి సంగ్థమి బువాల్చు వాక్ హాజరు కావడం ఈ సందర్భానికి ఒక ముఖ్యమైన కోణాన్ని జోడించింది.

బాబా సాహెబ్ అంబేద్కర్ కు మంత్రులు నివాళులర్పించడంతో సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ద్వారకలో నార్త్ ఈస్ట్రన్ కల్చరల్ అండ్ సోషల్ ఇన్ స్టిట్యూట్ కు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన మంత్రులు ఢిల్లీలోని జే ఎన్ యు లో బరాక్ హాస్టల్ ను ప్రారంభించారు. రూ.116.38 కోట్లతో ద్వారకలో నిర్మించే నార్త్ ఈస్టర్న్ కల్చరల్ అండ్ సోషల్ ఇన్ స్టిట్యూట్ లో ఆడిటోరియం, ఈశాన్య ప్రాంతానికి సంబంధించిన మెటీరియల్ పై దృష్టి సారించే లైబ్రరీ కమ్ రీడింగ్ రూమ్, ఈ ప్రాంతాన్ని ప్రదర్శించే ఆర్ట్ గ్యాలరీ, ఎగ్జిబిషన్ హాల్, రీసెర్చ్ సెంటర్, సేల్ అవుట్ లెట్స్, గెస్ట్ హౌస్ వంటి వివిధ సౌకర్యాలు ఉంటాయి. ఈ కేంద్రంలో స్టేట్ హ్యాండ్లూమ్ ప్రదర్శన, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్ నిర్వహణకు స్థలం వంటి సౌకర్యాలు కూడా ఉంటాయి. న్యూఢిల్లీలోని జె ఎన్ యులో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం రూ.28.675 కోట్ల అంచనా వ్యయంతో, బాలురు, బాలికలకు 214 గదులతో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన బరాక్ హాస్టల్ నిర్మాణంతో ఎక్కువ మంది ఈశాన్య ప్రాంత విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ, ఈశాన్య ప్రాంతం లో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతున్న అవకాశాలను, అపరిమితమైన సామర్థ్యాన్ని, ఈ ప్రాంత గొప్ప సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడానికి ఈ సమ్మేళనం ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ పదేళ్లలో భారత ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి రూ.5 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఈ ప్రాంతంలోని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యాధునిక కేన్సర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. దీని వల్ల వారు చికిత్స కోసం దూర ప్రయాణాల ఇబ్బందిని తప్పించుకుని అత్యున్నత సౌకర్యాలను పొందవచ్చు. ఈశాన్య రాష్ట్రాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పనలో గణనీయమైన పెట్టుబడులతో సహా గత దశాబ్దంలో సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఇందులో విద్యా సంస్థల నుండి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, క్రీడా మౌలిక సదుపాయాలు, కలదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్ పోర్ట్ ప్రాజెక్ట్, త్రైపాక్షిక హైవే ప్రాజెక్ట్ వంటి అంతర్జాతీయ కనెక్టివిటీ ప్రాజెక్టుల వరకు కీలక ప్రాజెక్టులు ఉన్నాయి, ఇవి ప్రాంతీయ సహకారానికి ప్రతీక.

ఈశాన్య సమ్మేళన్ లో కేంద్ర సహాయ మంత్రి శ్రీ బి.ఎల్.వర్మ ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ అభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాల కీలక పాత్రను గుర్తించడమే కాకుండా వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని, సమగ్ర జాతీయ అభివృద్ధికి వేదికను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాంతం ఉద్ధరణకు, మొత్తం దేశానికి సమ్మిళిత వృద్ధిని పెంపొందించడానికి ఇది అంకితమైన నిబద్ధతను సూచిస్తుందని, ముఖ్యంగా అష్ట లక్ష్మి ప్రాంతీయ అభివృద్ధి కోసం సమర్థవంతమైన పాలన , చొరవలను చాటుతోందని అన్నారు.

కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు తన ప్రసంగంలో, ఎన్ఇ విద్యార్థుల కోసం జె ఎన్ యు లో బరాక్ హాస్టల్ ప్రారంభించడం న్యూఢిల్లీలోని ద్వారకాలో నార్త్ ఈస్టర్న్ కల్చర్ అండ్ సోషల్ ఇన్స్టిట్యూట్ కు శంకుస్థాపన సందర్భంగా ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు, ప్ర ధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముందు చూపు నాయకత్వంలో ప్రభుత్వం 'ఎక్ భారత్- శ్రేష్ఠ భారత్ ' విజన్ తో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. క్షేత్రస్థాయిలో పథకాల పురోగతిని పర్యవేక్షించడానికి మంత్రిమండలి ప్రతి నెల ఈ ప్రాంతంలో పర్యటిస్తుంది. శాంతికి, ఈశాన్య అభివృద్ధికి మధ్య ఉన్న కీలక సంబంధాన్ని నొక్కిచెప్పిన ఆయన ఇందులో యువత కీలక పాత్ర అవసరాన్ని వివరించారు. ప్రజల నేతృత్వంలోని అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతంలో నిజమైన పురోగతి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో సుస్థిర శాంతి కీలక అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈశాన్య ప్రాంతాలకు రోడ్ మ్యాప్ ,అభివృద్ధికి సంబంధించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను ప్రదర్శించే ప్రత్యేక వీడియోలను సమ్మేళన్ లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గత దశాబ్దంలో ఈశాన్య ప్రాంతంలో సాధించిన ఈ క్రింది విజయాలను ప్రముఖంగా తెలిపే వీడియోలను కూడా ప్రదర్శించారు.

విద్యకు రూ.21,151 కోట్ల పెట్టుబడి, 843 పాఠశాలల ఏర్పాటు, 25,64,628 మంది ఉపాధ్యాయులకు నైపుణ్యం పెంపు, ప్రాథమిక విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక విజయాలుగా పేర్కొన్నారు.

ఎయిమ్స్ అస్సాం, ఐఐఎంసీ మిజోరం, మణిపూర్ లోని భారతదేశపు మొట్టమొదటి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం వంటి సంస్థల ద్వారా ఉన్నత విద్య లో పురోగతిని ప్రదర్శించారు.

రూ.31,794 కోట్లు ఖర్చు చేయడం, తొలి ఎయిమ్స్ ప్రారంభోత్సవం, 19 స్టేట్ కేన్సర్ ఇన్ స్టిట్యూట్ లకు ఆమోదం, 387 ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ సౌకర్యాల అనుసంధానం వంటివి ఆరోగ్య సంరక్షణ విజయాలలో ఉన్నాయి.

సిక్కింలో సేంద్రియ వ్యవసాయం కోసం 1.55 లక్షల హెక్టార్లను ఉపయోగించడం, పీఎంకేవీఎస్ వై కింద రూ.1,432 కోట్ల ఆమోదం, వాన్ ధన్ వికాస్ యోజనను ప్రారంభించడం వంటివి వ్యవసాయ మైలురాళ్లలో ఉన్నాయి.

యూత్/స్పోర్ట్స్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సాధించిన విజయాల్లో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ, 203 స్పోర్ట్స్‌స్ట్రక్చర్ ప్రాజెక్టులు, 207 మంది క్రీడాకారుల గుర్తింపు ఉన్నాయి.

కొత్త ఉపాధి కల్పన ప్రయత్నాల ఫలితంగా 3,49,291 ఉద్యోగాలు లభించాయి. రూ .100 కోట్లతో ఈశాన్య వెంచర్ ఫండ్ ప్రారంభించబడింది.

విద్యుత్, ఇంధనం, పెట్రోలియం సహజ వాయువు రంగాల విజయాలలో విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం రూ.37,092 కోట్లు మంజూరు, 77.41 లక్షల గృహాలకు విద్యుదీకరణ, ఈశాన్య గ్యాస్ గ్రిడ్ ప్రాజెక్టు ఉన్నాయి.సుపరిపాలన పురోగతిలో ప్రధాన మంత్రి పర్యటనలు, ' పోర్టల్ ప్రారంభం, 'ఫీల్డ్ టెక్నికల్ సపోర్ట్ యూనిట్ల' మోహరింపు ఉన్నాయి.

స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాలకు రూ.1502.48 కోట్లు మంజూరు చేయడం, 'డెస్టినేషన్ నార్త్ ఈస్ట్ 2020' ప్రారంభించడం వంటివి పర్యాటక కార్యక్రమాల్లో ఉన్నాయి.

ఆధార్ కార్డు లింకింగ్ తో రూ.600 కోట్లు వసూల్ : వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పాన్, ఆధార్ కార్డు లింకింగ్ తో సుమారు 600 కోట్లు వసూల్ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటి వరకు ఇంకా 11.48 కోట్ల పాన్ కార్డులు లింక్ కాలేదన్నారు. కేంద్ర మంత్రి పంకజ్ చౌదరీ ఈ విషయాన్ని ఇవాళ పార్లమెంట్‌లో లిఖిత పూర్వక సమాధానం ద్వారా చెప్పారు. ఓ ప్రశ్నకు ఆయన బదులు ఇస్తూ.. గత ఏడాది జూలై 1వ తేదీ నుంచి 2024 జనవరి 31వ తేదీ వరకు 601.97 కోట్లు వసూల్ అయినట్లు మంత్రి వెల్లడించారు.పాన్, ఆధార్ లింకింగ్ పెనాల్టీ కింద ఒక్కొక్కరి నుంచి వెయ్యి వసూల్ చేశారు. గత ఏడాది జూన్ 30వ తేదీ వరకు ఉచితంగా పాన్, ఆధార్ లింక్ చేశారు. ఇప్పటికి కూడా లేట్ ఫీజు వసూల్ చేస్తున్నారు. వెయ్యి చెల్లిస్తే పాన్, ఆధార్‌ను లింక్ చేస్తున్

ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు

ఖమ్మం, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల నిర్వహ ణకు ఇవిఎంల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3794 బ్యాలెట్ యూనిట్లు,1920 కంట్రోల్ యూనిట్లు, 2263 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం ల ఎఫ్.ఎల్.సి. పై మూడు రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి, ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎన్డీసి రాజేశ్వరి, తహశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వళ్ల దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఫ్రాన్సిస్, టిడిపి పార్టీ ప్రతినిధులు వాసిరెడ్డి రామనాథం, కె. కరుణాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులపై బీజేపీ అధిష్టానం సంకేతాలు

అమరావతి, ఫిబ్రవరి 05 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. పార్టీల మధ్య కొత్త, పాత స్నేహాలు చిగురిస్తున్నాయి. తాజా పరిస్థితులు గమనిస్తుంటే.. ఏపీలో 2014 నాటి పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం కనిపిస్తోంది. అవును, ఇప్పటి వరకు టీడీపీ, జనసేన పార్టీల మధ్యే పొత్తు కన్ఫామ్ అవగా.. ఇప్పుడు ఈ రెండు పార్టీలతో జత కట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ఉవ్విళ్లూరుతోందట. ఇదే అంశం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త, పాత స్నేహితులను కలుపుకొని పోయేందుకు ప్రయత్నిస్తోంది బీజేపీ అగ్రనాయకత్వం. ఇందులో భాగంగానే.. ఏపీలో టీడీపీ, జనసేన అగ్రనేతలకు బీజేపీ హైకమాండ్ టచ్‌లోకి వచ్చింది. పొత్తులపై మాట్లాడుకుందామని బీజేపీ అధిష్టానం సంకేతాలు పంపింది. ఈ నేపథ్యంలోనే.. టీడీపీ, జనసేన నేతల మధ్య రెండు దఫాలుగా నాలుగున్నర గంటల పాటు చర్చలు జరిగాయి. సీట్ల సర్దుబాటులో స్థానాల సంఖ్య, ఏ స్థానాల్లో ఎవరు పోటీ చేయాలనే అంశంపై ఇద్దరు నేతలు చర్చించారు. సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు, పవన్ మధ్య చర్చలు ఇప్పటికే కొలిక్కి వచ్చాయని, ఫిబ్రవరి 8వ తేదీన మరోసారి భేటీ కావాలని రెండు పార్టీల అధినేతలు నిర్ణయించారు.ఇదిలాఉంటే.. పొత్తుల అంశంపై బీజేపీ హైకమాండ్‌లో కీలక నేతలు జనసేన, టీడీపీ చీఫ్‌లకు టచ్‌లోకి వచ్చారు. రేపోమాపో చంద్రబాబు, పవన్‌తో నేరుగా మాట్లాడే అవకాశం ఉందని సమాచారం. ఇదిలాఉంటే.. బీజేపీతో పొత్తు అంటే టీడీపీ, జనసేన పునారలోచిస్తున్నాయి. బీజేపీతో పొత్తుపై రెండు పార్టీల అధినేతలు, కేడర్‌లో వ్యతిరేకత ఉందని టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్టానంతో భేటీపై ఇరుపక్షాల నేతల మధ్య చర్చోపచర్చలు జరుగుతున్నాయి. మరి మునుపటిలా ఈ మూడు పార్టీలు కలుస్తాయా లేక జనసేన-టీడీపీ కూటమి మాత్రమే ఎన్నికల్లో పోటీకి దిగుతుందా అనేది తేలాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

-డి-ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని బస్తి దవాఖానలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "డి-ఆడిక్షన్" సెంటర్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మాధకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్న వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని బస్తి దవాఖానలో ఆపరేషన్ విముక్తి పేరుతో "డి-ఆడిక్షన్" సెంటర్ కి శ్రీకారం చుట్టడం అభినందనీయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా రాష్ట్రంలో పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మాధకద్రవ్యాల నిర్మూలన కోసం ఇతర రాష్ట్రాలలో లేని విధంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేత నిర్ణయంతో ముందుకు సాగుతుందని, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణ అందరూ సామాజిక బాధ్యతగా భావించాలన్నారు.

మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత మత్తుకు బానిసలై, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువత పురోగతికి అవరోధంగా నిలుస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి, ప్రతీ ఒక్కరు మాధకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మత్తు పధార్థాల, గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సత్పవర్తన కలిగిన పౌరులే రేపటి భవిష్యత్తుకి పునాది అని, అలాంటి పౌరులు మాధకద్రవ్యాలకు బానిసలు కాకుండా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందిన్నారు. జిల్లాలో గంజాయి ,మాధకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడతో పాటుగా మాధకద్రవ్యాల వలన కలుగు అనార్థాల గురించి జిల్లాలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు డి-అడిక్షన్ సెంటర్ ఏర్పటు చేసి సైకలజిస్ట్, సైకియాట్రిస్ట్ డాక్టర్స్ తో కౌన్సెలింగ్ తో పాటుగా వైద్య సదుపాయాలు అందజేయం జరుగుతున్నారు. డి-అడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కొరకు పేరు నమోదు, ఇతర సమాచారం కోసం దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకి సంబంధించిన సమాచారం మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్ 6303 922 572కి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి,ఇంచార్జ్ డీఎంహెచ్వో రజిత, చికోటి సంతోష్ (సూపరింటెండెంట్ ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల, సైక్రియాటిస్టులు డా.ప్రవీణ్ కుమార్, డా.సతీష్, కౌన్సిలర్ పూర్ణచందర్ సిఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఒక్కినవా విద్యార్థులకు బంగారు పతకాలు

-కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలో ఫిబ్రవరి 3, 4వ తేదీలలో జరిగే ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో వేములవాడ ఓక్కినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పతకాలు గెలుచుకున్నారు. ఈ పోటీల్లో కటస్ కుమ్మితే 14 సంవత్సరాల విభాగంలో ఎండి అప్సర్ కు బంగారు పతకాలు, 8 సంవత్సరాల విభాగంలో ఏ ఆర్యసంద్. సిహెచ్ సూర్య జయచంద్ర బంగారు వెండి పతకాలు సాధించిన ట్టు కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కరాటే ఇండియా చీఫ్ ఎల్ నాగేశ్వరరావు, కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ పతకాలతో పాటు సర్టిఫికెట్ ను విద్యార్థులకు అందజేశారు. 11 రాష్ట్రాల నుండి సుమారు 1100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అసోసియేషన్ నాయకులు ఆర్ విజయ్, కూరగాయల శ్రీనివాస్, మంగళగిరి శ్రీనివాస్, రజినీ కాంత్, దండగుల తిరుపతి, లోలపు రాజు, దండగుల దేవయ్య, ఎం తిరుపతి, కనికరపు రాకేష్, కావ్యలు అభినందించారు. .

విశ్వాస పరీక్షలో సోరెన్ ప్రభుత్వం

-అనుకూలంగా 47 ఓట్లు, వ్యతిరేకంగా 29 ఓట్లు

రాంచీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన విశ్వాస పరీక్షలో చంపై సోరెన్ ప్రభుత్వం నెగ్గింది. విశ్వాస పరీక్షకు అనుకూలంగా 47 ఓట్లు, వ్యతిరేకంగా 29 ఓట్లు పోలయ్యాయి. ఈ మేరకు చంపై సోరెన్ విశ్వాస పరీక్షలో నెగ్గినట్లు జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. అనంతరం చంపై సోరెన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షధ్వానాలు మోగించారు. విశ్వాస పరీక్ష ముగిసిన అనంతరం అసెంబ్లీ వాయిదా పడింది. మళ్లీ మంగళవారం సభ ప్రారంభం కానుంది. 81 అసెంబ్లీ స్థానాలు ఉన్న జార్ఖండ్‌లో జేఎంఎంకు 29 మంది ఎమ్మెల్యే ఉన్నారు. కాంగ్రెస్, సీపీఎంతో కలిసి జేఎంఎం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జేఎంఎం మిత్రపక్షాలైన కాంగ్రెస్‌కు 17, సీపీఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. విపక్ష బీజేపీకి 26 మంది ఎమ్మెల్యేలతో పాటు ఆ పార్టీ మిత్రపక్షాలకు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. విశ్వాస పరీక్ష ఓటింగ్‌లో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ పాల్గొన్నారు. కోర్టు అనుమతితో పటిష్టమైన భద్రత మధ్య సోరెన్‌ను పోలీసులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. జనవరి 31వ తేదీన హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దాంతో హేమంత్ సీఎం పదవికి రాజీనామా చేశారు. అనంతరం చంపై సోరెన్ సీఎంగా ప్రమాణం చేసి, ఇవాళ తన బలాన్ని నిరూపించుకున్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

-వేములవాడ పట్టణాన్నిఅభివృద్ధి చేసే బాధ్యత తనదే
-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ 77మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ అని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని, 6 గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి పేరిట మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10లక్షలు పెంపు అమలు జరుగుతుందని, ప్రజలకు నేరుగా లబ్ది చేకూర్చే మరో రెండు పథకాలైన రూ. 500లకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం మరో వారం రోజుల్లోగా అమలవుతుందని, దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తిగా ఇప్పటికే సీఎం రేవంత్ అధ్యక్షతన విటిడిఏ సమావేశం నిర్వహించడం జరిగిందని, అథారిటీ వైస్ చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆలయ అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం అధ్యక్షుడిగా ఉన్నప్పటికి ఒక్క సమావేశం ఏర్పాటు చేయలేదని, ఆలయ అభివృద్ధిని పట్టించుకోలేదని, దీంతో హెచ్ఎండిఏ ద్వారా గతంలో మంజూరైన రూ.30కోట్ల నిధులలో నుండి రూ.20 కోట్లు తిరిగి వెళ్లిపోతే, సీఎంతో మాట్లాడి మళ్ళీ రూ.20కోట్లను తిరిగి తెప్పించడం జరిగిందని అన్నారు. మరికొద్ది రోజుల్లోనే పెండింగ్ లో ఉన్న రాజన్న ఆలయం ముందు రోడ్ల విస్తరణ, మూలవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి, శివార్చన వేదిక,గుడి చెరువు బండ్ నిర్మాణం వంటి పనులు పూర్తవుతాయని, మురికి కూపంగా మారిన రాజన్న గుడి చెరువు, మూలవాగును ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎస్టీఎఫ్ నిదులు మంజూరు కొరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందాయని, నిధులు విడుదలైన వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని అన్నారు. రాజన్న ఆలయాన్ని, పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. సాగునీటి రంగం అభివృద్ధిలో భాగంగా మరిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా తమ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల అభ్యున్నతికై తోడ్పాటును అందిస్తూ, అభివృద్ధి ఓ కన్నులాగా, సంక్షేమం మారో కన్ను లాగా భావిస్తూ ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, వంగల శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.

కరాటే పోటీల్లో సత్తాచాటిన సీఎస్కేఐ క్రీడాకారుడు

-గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన అబ్దుల్ రెహమాన్

కరీంనగర్, ఫిబ్రవరి 5:(నేటినిజం ప్రతినిధి) ఈ నెల 3,4వ తేదీలలో కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో నగరానికి చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే ఇండియా నేషనల్ అకాడెమి నుండి అబ్దుల్ రహమాన్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు సీఎస్కేఐ ఇండియా చీఫ్, కరాటే అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షులు షిహన్ ఇ శ్రీని వాస్ తెలిపారు.

11 రాష్ట్రాల నుండి సుమారు 1100 మంది క్రీడాకారులు పాల్గొని, పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన క్రీడాకారులను సీఎస్కేఐ ఛైర్మన్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, ఉపాధ్యక్షులు పెద్ది సందీప్ లు అభినందించారు.

కేసీఆర్ వస్తున్నడంటేనే కాంగ్రెస్ నేతల భయం : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ నేతలు దద్దమ్మలని.. అందుకే నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేంద్రానికి అప్పజెప్పారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ వస్తున్నాడనగానే ఆ పార్టీ నేతల లాగులు తడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ నేతలకు అహంకారం పెరిగిందని.. రైతుబంధు నిలిపివేశారని, రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతాం అంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెసోళ్లకు ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పి దొంగనాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లయినా నదీ జలాలు పంపిణీ చేసే తీరిక కేంద్రానికి లేదని.. అలాంటిది సాగర్ నుంచి మనకు మంచినీరు కావాలంటే త్వరగా ఇస్తుందా ఆలోచన చేయాలని సూచించారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇవ్వడం అంటే ఆంధ్రాకు నీళ్లు అప్పనంగా రాసి ఇవ్వడమేనన్నారు.

అప్పట్లో చంద్రబాబు సాగర్ డ్యామ్‌పై హుషారు చేస్తే కేసీఆర్ తరిమికొట్టారన్నారు.

ఇప్పుడు కాంగ్రెస్ చేతకానితనంతో సాగర్ మన చేతుల్లోంచి వెళ్లిపోయిందన్నారు. ఆ పార్టీ నిర్వాకం వల్ల ఈ దుస్థితి వచ్చిందన్నారు. కోమటిరెడ్డి లాంటోడు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని, యాదాద్రి పవర్ ప్లాంట్ అపుతా అంటున్న కోమటిరెడ్డిని చెప్పులతో కొడతారన్నారు.

కాంగ్రెస్ వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే రేపటి వరకు సాగర్ ప్రాజెక్టును మన పరిధిలోకి తీసుకురావాలన్నారు. తెలంగాణకు శ్రీరమరక్ష కేసీఆర్ మాత్రమేనన్నారు. సాగర్ నీళ్ల కోసం కేసీఆర్ పోరాటం మొదలుపెడుతున్నారన్నారు. కాంగ్రెస్ వాళ్లను ఉరికించి కొడతామన్నారు. మన కళ్ల ముందే సాగర్ నీళ్లు పోతుంటే రైతుల కడుపు రగులుతోందన్నారు.

కాంగ్రెస్ సీఎం, కేబినెట్ అంతా రందనేనని.. కేసీఆర్‌పై ఎదురుదాడి చేసి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడమ కాల్వ రైతాంగం మళ్లీ తిరోగమనం అయ్యేలా పరిస్థితి వచ్చిందన్నారు. సాగర్ డ్యామ్ కేంద్ర బలగాల చేతికిపోయిందని.. మనలను అడుగు కూడా పెట్టనియ్యడం లేదన్నారు. ఇది కాంగ్రెస్ చేసిన నిర్వాకమని.. కాంగ్రెస్ తెలివితక్కువ తనంతో కృష్ణా నీళ్ల తరలిపోయాయన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నేతలు పాలన చేస్తున్నారన్నారు. చంద్రబాబు బూట్లు నాకేటోళ్లు కాంగ్రెస్ వాళ్లని.. రేవంత్ చంద్రబాబు శిష్యుడని.. అందుకే ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఇక యుద్ధం మొదలుపెడదాం.. కాంగ్రెస్‌ను తరిమికొడదామని పిలుపునిచ్చారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్‌రెడ్డి : వేముల ప్రశాంత్ రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 5: ఉద్యమ నేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చింది. 14 ఏళ్లు ఉద్యమాలు చేసి పదవులకు రాజీనామాలు చేసి ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి వేములు ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు.

మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 1.8% ఓట్లు మాత్రమే తేడాతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. అసత్య ప్రచా రాలతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోకపోవడం వల్ల బీఆర్ఎస్‌కు స్వల్పంగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోని 14 వేల కోట్ల అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అప్పులు చేశాడో ప్రజలకు వివరించాలన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్ రెడ్డి అని ఆక్షేపించారు.

బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లనే కాలేదు. రేవంత్ రెడ్డి నిన్ను ప్రజలే బొంద పెట్టే రోజులు ముందున్నాయని హెచ్చరించారు.

రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగే సంసారం కాదన్నారు. ఇది ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము కూల్చాలని చూడటం లేదన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన కేసీఆర్‌ను రండ అని అంటున్న రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అమలు చేయ లేని రండవి నువ్వే అని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

విద్యార్థుల అల్పాహారం కోసం నెల జీతం విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్, ఫిబ్రవరి 5:మార్చి నెలలో జరగనున్న పదవతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో వారికి ప్రోత్సాహకరంగా ఉండేలా సాయంత్రం పూట అల్పాహారం అందించడం కోసం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తన మొదటి నెల జీతం నుండి ఒక లక్షా యాభై వేల రూపాయలు కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో ఎక్కువ శాతం పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల వాళ్ళే ఉంటారని, సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో వారి ఆకలి తీర్చాలని తద్వారా వారు చదువుపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. తన బాల్యంలో ఇటువంటి ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొన్నానని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే విషయంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.